DATE: 06-07-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

బుధవారం 06 జూలై, 2022

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3 పేజీలు - 08
సంచిక(Issue) : 84 వెల: రూ 5/-

prajamantalu.com

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



హైదరాబాద్ మహా నగరానికి ఇతర రాష్ట్రాల పాలు అవసరమా...? 5లో



రవాణాశాఖ అదనపు కమిషనర్‌గా బుద్ధప్రకాశ్ 5లో



## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

వేద పండితుల గణపతి పూజతో ఉత్సవాలు

పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు

హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. కల్యాణ మహోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం వైభవంగా నిర్వహి స్తోంది. వేడుకల్లో భాగంగా కల్యాణ క్రతువు ప్రారంభమైంది. వేద పండితుల గణపతి పూజతో ఉత్సవాలు మిగతా 2లో..



# నాణ్యత పెంచండి

## రాష్ట్ర వ్యాప్తంగా 132 స్టడీ సర్కిళ్ల ఏర్పాటు

స్టడీ సర్కిళ్ల ద్వారా దేశవ్యాప్తంగా ఉద్యోగాలు

ఈ ఏడాది నుంచే అన్ని గురుకులాల్లో ఇంటర్ విద్య

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన

విద్యా, ఉపాధిపై ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ సమీక్ష

హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్టడీ సర్కిళ్లు పోటీ పరీక్షల శిక్షణా కేంద్రాలుగానే కాక యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించే భరోసా కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆకాంక్షించారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. రాష్ట్రంలోని స్టడీ సర్కిళ్ల ద్వారా దేశవ్యాప్తంగా ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల వివరాలు సహా యువత చదువుకు తగ్గ ఉద్యోగ ఉపాధి సమాచారం, గైడెన్స్ అందించే కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు. కేవలం రాష్ట్ర స్థాయి ఉద్యోగాలతోపాటు దేశవ్యాప్తంగా ఎయిర్ ఫోర్స్, ఆర్మీ, బ్యాంకింగ్ తదితర రంగాల్లో కూడా ఉద్యోగ శిక్షణను అందించాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రకటించే ఖాళీల భర్తీ నోటిఫికేషన్లను ఎప్పటికప్పుడు సమీకరించి అందుకనుగుణంగా శిక్షణ అందించాలని సీఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి ఒక్కో వర్గానికి ఒకటి చొప్పున జిల్లాలో నాలుగు.. మొత్తం 33 జిల్లాలో 132 స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. పదో తరగతి వరకు విద్యనందిస్తున్న రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ఇంటర్మీడియేట్ విద్యను కూడా ప్రవేశపెట్టాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ విధానాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అమలు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యాబోధన, పోటీ పరీక్షలకు శిక్షణ, ఉద్యోగ ఉపాధి అవకాశాల మెరుగుదల, ఇంటర్మీడియట్ కళాశాలలుగా గురుకుల పాఠశాలల ఉన్నతీకరణ, బడుగు బలహీనవర్గాలకు విద్యా, ఉపాధి సంబంధిత అంశాలపై మంగళవారం ప్రగతి భవన్ లో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. మిగతా 2లో..

## ఈనెల 15నుంచి రెవెన్యూ సదస్సులు

- భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు
- మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించే అవకాశం
- సదస్సుల నిర్వహణపై ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ సమీక్ష
- ఈ నెల 11న ప్రగతి భవన్‌లో అవగాహన కార్యక్రమం
- సదస్సుకు హాజరు కానున్నమంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు

హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): తెలంగాణలో మిగిలిన భూసమస్యల పరిష్కారానికి మండలాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఈ నెల 15 నుంచి సదస్సులు నిర్వహించాలని వెల్లడించారు. 3 రోజులకు ఒక మండలం చొప్పున మొత్తం 100 బృందాలను ఏర్పాటు చేసి సదస్సులు నిర్వహించాలని సీఎం స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్, డీఆర్వో, ఆర్డీవోల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే నేతృత్వంలో ఈ సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రగతిభవన్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం కేసీఆర్ మంగళవారం సమీక్ష చేపట్టారు. భూరికార్డుల సమస్యల మిగతా 2లో..

## అనుమతి లేకుండా ఏపీ కొత్త ప్రాజెక్టులు

- కృష్ణానదిపై రెండు ఆనకట్టలకు ఏపీ ప్రతిపాదనలు
- అపెక్స్ కౌన్సిల్, కృష్ణాబోర్డు అనుమతి తీసుకోలేదు
- పంప్డ్ స్టోరేజీ స్కీమ్‌లను మరోమారు పరిశీలించాలి
- కేఆర్ఎంబీకి తెలంగాణ ప్రభుత్వం మరోమారు ఫిర్యాదు



హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): నదీ జలాల విషయంలో కేఆర్ఎంబీ చైర్మన్‌కు తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ రెండు లేఖలు రాశారు.ఆంధ్రప్రదేశ్‌పై కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం మరోమారు ఫిర్యాదు చేసింది. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజీ మిగతా 5లో..

## హైదరాబాద్‌లో ఎన్ఐఏ అధికారుల సోదాలు

ఉదయ్ పూర్ హత్య కేసు నిందితుడు అరెస్ట్



హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): హైదరాబాద్ పాతబస్తీలో ఎన్. ఐ.ఏ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో భాగంగా లక్కీ హోటల్ సమీపంలో ఓ ఇంట్లో ఉన్న బీహార్ కు చెందిన వ్యక్తిని అధికారులు అరెస్ట్ చేశారు. ఈ వ్యక్తి ని రాజస్థాన్ మిగతా 5లో..

## కాకతీయ వైభవం చాటుతాం

- ముందు తరాలకు తెలియచేస్తాం
- కాకతీయ వైభవ సప్తాహం బ్రోచర్ విడుదల



హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): ఈ నెల 7 నుంచి 13వ తేదీ వరకు వరంగల్ వేదికగా నిర్వహించే కాకతీయ వైభవ సప్తాహంను పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాకతీయ వైభవ సప్తాహం కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్‌ను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ విడుదల చేశారు. మిగతా 5లో..

## సీజనల్ వ్యాధులపై ప్రభుత్వం అప్రమత్తం

అధికారులతో మంత్రి హరీష్‌రావు సమీక్ష సమావేశం

మూడంచెల వ్యూహం అవలంభించాలని సూచన

హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): సీజన్ మారిపోయింది.. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి.. ఏది వైరస్.. ఏది సీజనల్ అనే అనుమానాలు ప్రజలను వెంటాడుతున్నాయి.. ఈ తరుణంలో సీజనల్ వ్యాధులపై మూడంచెల వ్యూహం మిగతా 5లో..

## మరోమారు టీచర్ల ఆందోళన

జివో 317తో టీచర్లకు నష్టం అంటూ నిరసన

విద్యాశాఖ కమిషనరేట్ ముట్టడికి యత్నం

హైదరాబాద్,జూలై5 : టీచర్ల సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల నేతలు మరోసారి ఆందోళన బాట పట్టారు. హైదరా బాద్‌లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి యత్నించారు. మిగతా 2లో..

## మరోమారు రాష్ట్ర పర్యటనకు రాహుల్

సెప్టెంబర్ 17న సిరిసిల్లకు వచ్చేలా ప్లాన్

హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): సెప్టెంబర్‌లో మరోసారి రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీ రానున్నారు. మంత్రి కేటీఆర్ నియోజకర్గమైన సిరిసిల్ల(÷ూతిసతిబత్గి÷్గ÷÷జీ)కు సెప్టెంబర్ 17న ఆయన రానున్నారు. అక్కడి నుంచే విద్యార్థి యువజన డిక్లరేషన్‌ను విడుదల చేయనున్నారు. మిగతా 2లో..

## రేషన్ పంపిణీలో ఒడిశా అగ్రస్థానం

- 12వ స్థానంలో తెలంగాణ
- రాష్ట్రాల జాబితాను విడుదల చేసిన కేంద్రం

న్యూఢిల్లీ,జూలై5(ప్రజామంటలు): దేశంలో రేషన్ పంపిణీ నిరుపేదలకు ఎంతో ఉ పయోగకరంగా ఉంది. రేషన్ వల్ల నిరుపేదల మిగతా 2లో..



తెలంగాణలో బెంగాల్ తరహా

## రాజకీయాలు

విపక్షాలను దెబ్బతీసే కుట్రలో ప్రశాంత్ కిశోర్

ప్రశాంత్ కిషోర్, బీజేపీ ప్లాన్‌లో భాగంగానే కేసీఆర్ నాటకాలు

ఢిల్లీలో కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్‌తో రేవంత్, భట్టిల భేటీ

రాష్ట్ర రాజకీయాలపై కాంగ్రెస్ నేతల చర్చ



న్యూఢిల్లీ,జూలై5(ప్రజామంటలు): ప్రశాంత్ కిషోర్, బీజేపీ ప్లాన్‌లో భాగంగానే సీఎం కేసీఆర్ నాటకాలు ఆడుతున్నాడని రేవంత్ విమర్శించారు. పశ్చిమబెంగాల్ తరహాలో ప్రశాంత్ కిషోర్ రాష్ట్రాన్ని తయారు చేయాలని చూస్తున్నాడన్నారు. పశ్చిమ బెంగాల్‌లో విపక్షాలన్నీ తుడుచుకో పెట్టుకోవడానికి ప్రశాంత్ కిషోరే కారణమన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని ప్రశాంత్ కిషోర్ యత్నిస్తున్నారని అన్నారు. ఇదిలావుంటే పార్టీ అంతర్గత విషయాలపై మిగతా 2లో..

## ప్రజానాడి




# ఫోకస్ పెంచింది!



- క్లస్టర్లుగా తెలంగాణ లోక్‌సభ స్థానాలు
- ఒక్కో క్లస్టర్‌కు ఇన్‌ఛార్జులుగా కేంద్రమంత్రులు
- హైదరాబాద్ క్లస్టర్ ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య
- ప్రజల్లోకి జాతీయకార్యవర్గ సమావేశాల నిర్ణయాలు
- కొత్త ఓటర్లపై బీజేపీ గురి
- మూడునెలల పాటు ప్రవాస్ యోజన కార్యక్రమం
- పదాధికారులతో చర్చించిన బండి సంజయ్

హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): తెలంగాణలోని లోక్‌సభ స్థానాలను బీజేపీ క్లస్టర్లుగా విభజించింది. 3, 4 లోక్‌సభ నియోజకవర్గాలు కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసింది. క్లస్టర్ ఇంచార్జ్‌లుగా కేంద్ర మంత్రులకు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ క్లస్టర్ ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, వరంగల్ క్లస్టర్ ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి ఇంద్రజిత్ సింగ్, ఆదిలాబాద్ క్లస్టర్ ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి పురుషోత్తమ్, జహీరాబాద్ క్లస్టర్ ఇంచార్జ్‌గా మిగతా 5లో..

## మీర్ పేటలో చేటు చేస్తున్నారు, ఊరుకునేది లేదు

మాజీ ఎమ్మెల్యే తీగల.కృష్ణారెడ్డి



మీరు పేట గ్రామానికి మంత్రి సబితమ్మ, ప్రస్తుత పాలక వర్గం చేటు చేస్తున్నారని, తాను చూస్తూ ఊరకుండలేమని, తన స్వగ్రామంలో మిగతా 2లో..

## కబ్జాలు చేస్తే సీఎం చర్యలు తీసుకుంటారు..

అది పెద్ద ఇష్యూ ఏం కాదు..

కృష్ణన్నతో మాట్లాడుకుంటాం

తీగల కృష్ణారెడ్డి వ్యాఖ్యలపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి

షాద్ నగర్ : కృష్ణన్న (తీగల కృష్ణారెడ్డి)ను ఎవరో మిస్ గైడ్ చేసి ఉంటారు.. నేను ఆయనతో కలిసి మాట్లాడుకుంటాం.. ఇదేం పెద్ద ఇష్యూ కాదు అంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా మిగతా 2లో..

### మీర్ పేటలో చేటు చేస్తున్నారు, ఊరుకునేది లేదు

మొదటిపేజీ తరువాయి..

నెలకొంటున్న పరిస్థితులపై మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం మీరుపేట మంత్రాల చెరువు వద్ద ప్రభుత్వం నిర్మించదలచిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ శిలాఫలకంను ఆయన పరిశీలించారు. మంత్రాల చెరువు పరిరక్షణ కోసం జరిగిన కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తీగల మాట్లాడుతూ మంత్రాలు చెరువులో చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కేవలం అనాలోచిత నిర్ణయం అని, తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి చెరువుల చుట్టూ ట్రంక్ లైను నిర్మాణం కోసం తెచ్చిన 23కోట్ల రూపాయలు ఇప్పటికే దుర్వినియోగం అయ్యినట్లు ఆయన చెప్పారు. ట్రంక్లైను పనులు పూర్తికాక పోవడంతో నిర్మాణం అసంపూర్తిగా ఉన్నదని ఆయన చెప్పారు.

ప్రజలు కట్టిన ఎల్.ఆర్.యస్ నిధుల నుండి 50లక్షలు వెచ్చించి మంత్రాల చెరువులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. పనులు నిర్మాణం కోసం అక్కడి డిసియం అడ్డాను తొలగించడం సబబు కాదన్నారు. వాహన యజమానులు, వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీరుపేట గ్రామంలో ప్రాచీన బురుజు కట్టడంకు చేసిన పనుల వల్ల బురుజు తన వాస్తవరూపం కోల్పోయిందని తీగల కృష్ణారెడ్డి తెలిపారు.

మరోవైపు విద్యాశాఖ మంత్రి సబితమ్మ పాఠశాల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం విద్యాస్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. సందె చెరువు విస్తీర్ణం తగ్గేలా సుందరీకరణ పనులు చేయడం వల్ల సందె చెరువు కుంచించుకు పోయిందన్నారు. ప్రస్తుత మీరుపేట పాలకవర్గం, మేయర్, డిప్యూటీ మేయర్ లతో పాటు మంత్రి సబితారెడ్డి తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు మీరుపేటకు చేటు తెస్తున్నాయని ఆయన విమర్శించారు.

తన స్వంత గ్రామాన్ని కాపాడుకోవడానికి, మూడు చెరువులను రక్షించుకోవడానికి అవసరమైతే ముఖ్యమంత్రితో చర్చిస్తానని ఆయన అన్నారు. ఊరి కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయనని అవసరమైతే ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని ఆయన వెల్లడించారు. మంత్రాలచెరువు, సందె చెరువుల అభివృద్ధి కోసం, వాటి మనుగడ కోసం తాను ఉద్యమిస్తానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ సమితి కన్వీనర్ అరవింద్ శర్మ, సమితి నాయకులు, పలు కాలనీల ప్రజలు, డిసియం అడ్డా నాయకులు పాల్గొన్నారు.

### కబ్జాలు చేస్తే సీఎం చర్యలు తీసుకుంటారు..

మొదటిపేజీ తరువాయి..

షాద్ నగర్ గర్ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమం అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలపై స్థానిక మీడియా ప్రశ్నించింది. దీనిపై స్పందించిన




మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కృష్ణన్న (తీగల కృష్ణారెడ్డి) ఎందుకు అలా మాట్లాడారరో తెలియదని, ఎవరో మిస్ గైడ్ చేసి ఉంటారని చెప్పారు. తనపై భూకబ్జాలు ఇతర కబ్జాలు చేసినట్లు ఆరోపణలు వస్తే వాటిపై ముఖ్యమంత్రి విచారించి చర్యలు తీసుకుంటారని, తనపై విచారణ జరుపుకోవచ్చని మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. కబ్జాలు చేసి ఉంటే అలాంటి వాటిని ప్రభుత్వం ఉపేక్షించదని తప్పకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కృష్ణారెడ్డిని ఎవరో తప్పుదోవ పట్టించారంటూ సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఆయన అలా ఎందుకు తనపై మాట్లాడుతున్నారో తెలియదని, దాని గురించి తెలుసుకుంటానని మంత్రి తెలిపారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### రవాణాశాఖ అదనపు కమిషనర్‌గా బుద్ధప్రకాశ్



హైదరాబాద్,జూలై5(ప్రజామంటలు): తెలంగాణ రవాణా శాఖ కమిషనర్‌గా జ్యోతి బుద్ధప్రకాశ్ అదనపు బాధ్యతలు చేపట్టారు. ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ కేంద్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మెటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కే పాపారావు.. బుద్ధప్రకాశ్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాపారావు కమిషనర్‌కు వివరించారు. రోడ్డు ప్రమాదాలు, రోడ్డు భద్రతపై అవగాహనతో పాటు ఇతర అంశాలను కూడా చర్చించినట్లు తెలిసింది. తెలంగాణ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ అసోషియేషన్ నుంచి పూర్తి సహకారం అందిస్తామని పాపారావు తెలిపారు.

### మరోమారు రాష్ట్ర పర్యటనకు రాహుల్

మొదటిపేజీ తరువాయి..

మరోవైపు టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టాక ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు పుంజుకుంటున్నాయి. ఇక ముందు కూడా తెలంగాణ కాంగ్రెస్‌లో భారీ చేరికలకు రంగం సిద్ధమైంది. కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుంచి చేరేందుకు పలువురు ముఖ్య నేతలు సముఖత వ్యక్తం చేస్తున్నారు. భారీ జాబితాకు నాయకత్వం రూపు కల్పన చేసింది. జాబితాలో వివిధ పార్టీలకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సహా పలువురు కీలక నేతలు ఉన్నారు. విడతల వారీగా చేరికలు ఉండేలా నాయకత్వం వ్యూహరచన చేస్తోంది. సెప్టెంబర్ 17న తెలంగాణకు రాహుల్ రానున్న నేపథ్యంలో ఆయన సమక్షంలో పెద్ద ఎత్తున చేరికలుంటాయని సమాచారం.

# నాణ్యత పెంచండి

"ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలకు ఉద్యోగ ఉపాధి రంగాల్లో విజయావకాశాలను సాధించిపెట్టే అస్త్రాలుగా రాష్ట్ర ప్రభుత్వ స్టడీ సర్కిళ్లు రూపాంతరం చెందాలి. శిక్షణనిచ్చే క్యాంపస్ రిక్రూట్ మెంట్ కేంద్రాలుగా మారాలి. ఎంప్లాయ్మెంట్ అవెన్యూలుగా స్టడీ సర్కిళ్లను తీర్చిదిద్దాలి. కేవలం మన రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లో, దేశవ్యాప్తంగా అందివచ్చే ఉద్యోగాలను అందిపుచ్చుకునే విధంగా యువతను తీర్చిదిద్దాలి. ఒక ప్రతిభావంతమైన స్టడీ సర్కిల్ ఎలా ఉండాలో విధివిధానాలను అధికారులు రూపొందించాలి. ఇందుకు సమర్థులైన అధికారులను నియమించాలి.

ఐటిఐ, పాలిటెక్నిక్, ఫార్మా, కెమికల్, ఇండస్ట్రీ, డిఫెన్స్, రైల్వే, బ్యాంకింగ్, నర్సింగ్, అగ్రికల్చర్ తదితర కోర్సులను పూర్తి చేసుకున్న తెలంగాణ యువతీ యువకులకు దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధిని కల్పించే అద్భుతమైన భూమికను స్టడీ సర్కిళ్లు పోషించాలి%--% అని కేసీఆర్ అన్నారు.

అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో ఐఏఎస్ / ఐపీఎస్ / ఐఎఫ్ఎస్, గ్రూప్ 1, కేంద్ర, రాష్ట్ర సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు శిక్షణ ఇచ్చేందుకు 'ఆల్ ఇండియా సర్వీసెస్ స్టడీ సర్కిల్ ఆఫ్ తెలంగాణ స్టేట్' ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. %--%కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు అనే కోణంలోనే కాకుండా ప్రైవేట్ రంగాల్లోనూ ఉపాధి కల్పించే కేంద్రాలుగా మారాలి. శిక్షణ పొందుతున్న అర్హులైన అభ్యర్థులకు స్టడీ సర్కిళ్లలో భోజన వసతులు ఏర్పాటు చేయాలి. ప్రతి స్టడీ సర్కిల్ లో కంప్యూటర్లు, అత్యాధునిక సాంకేతిక మౌలిక వసతులను కల్పించాలి. ఆయా జిల్లాల్లో ఆయా వర్గాల జనాభా నిష్పత్తిని అనుసరించి ప్రవేశాలు కల్పించే దిశగా విధివిధానాలు రూపొందించాలి. బాలుర మాదిరే బాలికలకు కూడా స్టడీ సర్కిళ్లల్లో ప్రత్యేక వసతి సౌకర్యం కల్పించాలి' అని సీఎం కేసీఆర్ తెలిపారు. ప్రాథమిక విద్యనుంచి ఉన్నతవిద్య వరకు పునాది వేస్తున్నట్టే, విద్యార్థి దశలో కీలకమైన మలుపుగా భావించే ఇంటర్ విద్య వరకు కూడా ప్రభుత్వమే పునాది వేయాలని సీఎం కేసీఆర్ తెలిపారు. ఇందు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లో ఇంటర్మీడియేట్ కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు. బాలికలకు ప్రత్యేకంగా విద్యను అందిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లోనూ ఇంటర్మీడియేట్ విద్యను ప్రవేశ పెట్టాలని సీఎం అన్నారు. ఇందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరిచే ఉన్నతాధికారిని నియమించాలన్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంతమంది? వారు పదో తరగతి అనంతరం వారు ఎంచుకుంటున్న మార్గాలు తదితర అంశాలపై సమగ్ర నివేదికను అందించాలని అధికారులను సీఎం కేసీఆర్ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వినియోగించుకోవాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత గురుకుల డిగ్రీ కళాశాలకు అదనంగా మరో 15 మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలను ఈ విద్యా సంవత్సరం నుంచే ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. రాబోయే విద్యా సంవత్సరంలో వీటిని 17 కు పెంచి మిగతా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలన్నారు. మొత్తంగా జిల్లాకో డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల చొప్పున 33 బీసీ గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సీఎస్ సోమేశ్ కుమార్‌ను సీఎం కేసీఆర్ ఆదేశించారు. బీసీ వర్గాల జనాభా అధికంగా ఉందని, వారి జనాభా దామాషా ప్రకారం రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పెంచాలన్నారు. సంప్రదాయ కోర్సులను కాకుండా నేటి పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగావకాశాలను కల్పించే డిగ్రీ కోర్సులను రూపొందించాలని సీఎం తెలిపారు. ఇందుకు సంబంధించి అధ్యయనం చేసి విధివిధానాలను రూపొందించాలన్నారు. ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున 33 జిల్లాల్లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ ఎస్.మధుసూధనాచారి, ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, రోహిత్ రెడ్డి, విద్యాసాగర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, సీఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.నర్సింగ్ రావు, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, సీఎంవో సెక్రటరీ స్మితా సబర్వాల్, సీఎంవో సెక్రటరీ రాహూల్ బొజ్జా, సీఎం ఓఎస్డీ వర్గీస్, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి రోనాల్డ్ రోస్, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ కార్యదర్శి అహ్మద్ నదీమ్, అల్ప సంఖ్యాక వర్గాల గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి బీ షఫియుల్లా, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టినా చొంగ్తూ, బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి మల్లయ్య భట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15నుంచి రెవెన్యూ సదస్సులు



మొదటిపేజీ తరువాయి..

పరిష్కారంపై సమావేశంలో చర్చించారు. రెవెన్యూ సదస్సు నిర్వహణకు సంబంధించి అవగాహన కార్యక్రమం ఈ నెల 11న ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరగనుంది. ఈ అవగాహన సదస్సుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు హాజరు కానున్నారు.

## తెలంగాణలో బెంగాల్ తరహా రాజకీయాలు



మొదటిపేజీ తరువాయి..

కేసీ వేణుగోపాల్‌తో చర్చించామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఢిల్లీలో కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. జులై 7 నాటికి పీసీసీ అధ్యక్షుని బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి అవుతుందని.. ఈ కాలంలో తాను చేపట్టిన కార్యక్రమాలను కేసీ వేణుగోపాల్‌కి వివరించానని వెల్లడించారు. రాబోయే కాలంలో పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయి. చేరికలపై అనూహ్యంగా ముందుకు వెళ్తున్నాం. ఆ జిల్లాలో ఉన్న పరిస్థితులను బట్టి పార్టీలో చేర్చుకుంటున్నాం. పార్టీలో చేరే వారి గురించి ముందే మీడియాకు తెలియడం వల్ల అధికార పార్టీ వారిపైన కేసులు పెట్టి అరెస్టులు చేస్తోందన్నారు. అందువల్లనే పార్టీలో చేరే వారిని ముందుగా మీడియాకు తెలియనివ్వట్లేదు. హైదరాబాద్‌లో మీటింగ్‌కు విష్ణువర్ధన్ రెడ్డి నన్ను కూడా ఆహ్వానించారు. మీడియా కావాలని తప్పుడు ప్రచారం చేస్తోంది. రాబోయే కాలంలో హైదరాబాదులో జిల్లా కార్యకర్తలను కలుపుకొని విష్ణువర్ధన్ రెడ్డి సభ పెడతానన్నారు. దానికి టీపీసీసీ అధ్యక్షుడిగా అన్ని అనుమతులూ ఇచ్చాను. రాష్ట్రపతి అభ్యర్థి ఖరారు సందర్భంగా విపక్షాల మీటింగ్‌కి కేసీఆర్ ఎందుకు డుమ్మా కొట్టారో చెప్పాలన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీజేపీ సహాయం చేస్తోందని ఆరోపించారు. వారు చేస్తున్న చర్యలన్నిటికీ విరుద్ధంగా మా కార్యచరణ ఉంటుంది. పెరేడ్ గ్రౌండ్‌లో మొదట టీఆర్ఎస్, రెండు బీజేపీ సభ పెట్టాలి దాని తర్వాత మూడవ సభ మేము పెడతాము. మా సభకు ఎంతమంది వస్తారో చూడాలని రేవంత్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తమ పార్టీ అంతర్గత విషయాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించామని సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించామని అంతా సద్దుమణిగిందన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయన్నారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల ద్వారా టీఆర్ఎస్ పార్టీతో ఆ పార్టీ దోస్తీ బయటపడిందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోలేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విభజన చట్టంలోని హామీలను నెరవేరుస్తారని ఆశించామన్నారు. అయితే తెలంగాణ కాంగ్రెస్‌లో అసమ్మతి వాదం ఇంకా చల్లారలేదు. రాహుల్ హెచ్చరించినా చాపకింద నీరులా విస్తరిస్తూనే ఉంది. నివురుగప్పిన నిప్పులా రగులుతూనే ఉంది. ఒకరు కాకపోతే మరొకరు నూతన నాయకత్వాన్ని టార్గెట్ చేస్తూనే ఉన్నారు. ఒకసారి అంతా బాగుంది అనుకునేలోపే మరోసారి మొదటికొచ్చినట్లు పరిస్థితి ఉంటోంది. దీంతో ద్వితీయ శ్రేణి నేతలు కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి వ్యవహారం మరోసారి కాంగ్రెస్ లో చిచ్చు రాజేసింది. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ నియామకాన్ని మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న జగ్గారెడ్డికి రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా రూపంలో మరో ఆయుధం దొరికినట్లు అయింది. యశ్వంత్ సిన్హాకు టీఆర్ఎస్ పార్టీ ఘన స్వాగతం పలికింది. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి జలవిహార్ వరకు భారీ వాహన ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ కార్యక్రమాన్ని హైజాక్ చేసింది. దీంతో టీ కాంగ్రెస్ ఆ కార్యక్రమానికి దూరంగా ఉండిపోయింది. ఇక్కడ టీఆర్ఎస్-కాంగ్రెస్ పరస్పరం బద్ధశత్రువులు కాబట్టి యశ్వంత్ సిన్హాను ఎవరూ కలవొద్దని రేవంత్ ఆదేశించారు. అయితే దీన్ని ధిక్కరించి పార్టీ సీనియర్ నేత వి హనుమంతరావు ఆయనకు స్వాగతం పలికారు. జగ్గారెడ్డి కూడా కలిసే ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రేవంత్ ఘాటు పదజాలం ఉపయోగించారు. పార్టీ లైన్ ఎవరైనా మీరితే గోడకేసి కొడతానని వ్యాఖ్యానించారు. దీనిపై అభ్యంతరం తెలిపిన జగ్గారెడ్డి రేవంత్ పై విరుచుకుపడ్డారు. ఆయన ఎవడని.. పీసీసీని కొనుక్కున్నాడా అని.. ఆయనకు ఎవరూ జాగీర్లు కాదని.. టెంప్ట్ అయ్యే వ్యక్తి పీసీసీ అధ్యక్ష పదవికి పనికిరాడని.. వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంతటితో ఆగకుండా రేవంత్ వ్యవహారాన్ని బట్టబయలు చేస్తానని.. మరుసటి రోజు సంచలన ప్రకటన చేస్తానని వెల్లడించారు. దీంతో అందరూ జగ్గారెడ్డి రాజీనామా చేస్తారనే భావించారు. కానీ ఆయన అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నారు. తాను మాట్లాడిన మాటలు పార్టీ బాగుకోసమేనని.. ఆ వ్యాఖ్యల్లో వ్యూహం ఉందని.. తాను కాంగ్రెస్ లోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కానీ జరిగింది వేరని తెలుస్తోంది. ఆయన వ్యాఖ్యలపై ఇప్పటికే ఒకసారి హెచ్చరించిన అధిష్ఠానం మరోసారి పునరావృతం కావడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేసే యోచన చేసిందని అంటున్నారు. ఈ క్రమంలో కెసి వేణుగోపాల్‌తో చర్చల్లో ఈ విషయం ప్రస్తావనకు వచ్చిందని అంటున్నారు. వీహెచ్ తో పాటు జగ్గారెడ్డికి కూడా షోకాజ్ నోటీసులు కూడా ఇవ్వాలని భావించిందట. అలాగే పార్టీలోని మిగతా సీనియర్లు కూడా జగ్గారెడ్డిని హెచ్చరించారని సమాచారం. . దీంతో పునరాలోచనలో పడ్డ జగ్గారెడ్డి తన వ్యాఖ్యలకు వేరే బాష్యం చెప్పారు. అయితే ఆయన పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా మారిందని పార్టీ నేతలు గుసగుసలాడు కుంటున్నారు. ఇకపై ఆయన వ్యాఖ్యలను ఎవరూ సీరియస్ గా తీసుకోరని.. పార్టీలో ఉన్నా ఎవరూ పట్టించుకోరని.. బయటికి వెళ్లినా ఇతర పార్టీలు కూడా ఆయనను నమ్మబోవని చర్చించుకుంటున్నారు. ఇది ఆయన స్వయంకృతాపరాధంగానే భావిస్తున్నారు. మొత్తంగా కాంగ్రెస్ అధిష్టానం కూడా గట్టిగానే ఉందని,రేవంత్ తీసుకుంటున్నచర్యలను సమర్థిస్తోందని అర్థం చేసుకోవచ్చు.

### వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమయ్యాయి. ఎస్ఆర్ నగర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఎదుర్కోళ్లను ప్రారంభించి.. ఒగ్గు కళాకారులతో గంగతెప్ప,పుట్ట బంగారాన్ని శాస్త్రోక్తంగా ఆలయానికి తీసుకువచ్చారు. ఇక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు అమ్మవారిని దర్శించుకున్నారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలు భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. వేడుకలకు పోలీస్‌శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఉత్తరానక్షత్ర యుక్త కన్యాలగ్న సుముహూర్తాన ఉదయం 11 గంటల 45 నిమిషాలకు మాంగళ్యధారణ నిర్వహించారు. దేవస్థానం ముందు ఉన్న రాజమార్గంలో ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో కల్యాణమహోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. మంత్రి తలసాని అమ్మవారి కల్యాణ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. నిన్న ఉదయం ఎల్లమ్మ అమ్మవారిని పెళ్లికుమార్తెను చేశారు. రాత్రి 7 గంటలకు గణపతి పూజలు.. తర్వాత ఎదుర్కోలు కార్యక్రమం జరిగింది.



### భూకబ్జా ఆరోపణలు అవాస్తవం

రంగారెడ్డి,జూలై5( :

భూకబ్జాలను ప్రోత్సహిస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తనపై చేసిన ఆరోపణలపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. ఆయనను ఎవరో మిస్ గైడ్ చేసి ఉంటారని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలానికి వచ్చిన సబిత ఈ అంశంపై స్పష్టత ఇచ్చారు. అదేమంత పెద్ద ఇష్యూ కాదని, తీగల కృష్ణారెడ్డి ఎందుకు అలా మాట్లాడారో తెలియదని అన్నారు. భూకబ్జా ఆరోపణలపై తీగలను కలిసి మాట్లాడతానని చెప్పారు. తాను భూ కబ్జాలకు పాల్పడితే విచారణ జరుపుకోవచ్చని సబిత స్పష్టం చేశారు.

### మరోమారు టీచర్ల ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

తక్షణమే బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వారిని పోలీసులు అడ్డుకోగా.. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి.. స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నేతలు, ఉపాధ్యాయులు.. కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా 317 జీవో కారణంగా టీచర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆరోపించారు. ఏళ్లు గడిచినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించేందుకు గతంలోనూ హామీ ఇచ్చినా.. కనీసం చర్చించడం లేదన్నారు. కేవలం ప్రభుత్వానికి మద్దతు ఇచ్చేవారితో చర్చించి.. వదిలేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవో 317 కారణంగా టీచర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏళ్లు గడిచినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలు పరిష్కరించేందుకు గతంలోనూ హామీ ఇచ్చారు. అయినా కనీసం చర్చించడం లేదు. ఇప్పటికైనా బదిలీలు చేపట్టాలి. – ఉపాధ్యాయులు

### ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

#### రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన బంద్

హైదరాబాద్,జూలై5(వార్తాసారథి):

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్ కొనసాగుతోంది. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడి నియంత్రించడంతోపాటు ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో అన్ని స్కూళ్ల వద్ద ఏబీవీపీ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ డీఈవో ఆఫీసును ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు ముట్టడించాయి. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడి నియంత్రించడంతోపాటు ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తేవాలని అన్నారు. ఇక నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా స్కూల్స్ బంద్ కొనసాగుతోంది. పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలటూ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునిచ్చింది ఏబీవీపీ. దీంతో జిల్లా వ్యాప్తంగా స్కూల్స్ బంద్ కొనసాగుతోంది. స్కూల్స్ రీ ఓపెన్ అయ్యి 20 రోజులవుతున్నా పుస్తకాలు పంపిణీ చేయలేదంటూ ÷ర్ అయ్యారు ం÷ఖ నేతలు. స్కూల్స్ లో కనీస సదుపాయాలు కూడా లేవన్నారు. వెంటనే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూల్స్ లో ఫీజులను నియంత్రించాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా స్కూల్ బంద్ కొనసాగింది. పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించా లంటూ ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునిచ్చింది.

### రేషన్ పంపిణీలో ఒడిశా అగ్రస్థానం

మొదటిపేజీ తరువాయి..

ఆకలి తీరుతుంది. రేషన్ షాపుల ద్వారా జాతీయ ఆహార భద్రతా చట్టం ని అమలు చేస్తున్న రాష్ట్రాల ర్యాంకింగ్‌లో ఒడిశా అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం సమాచారం అందించింది.



భారతదేశంలో ఆహారం, పోషకాహార భద్రతపై రాష్ట్ర ఆహార మంత్రుల సదస్సు సందర్భంగా కేంద్ర ఆహార మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్ రాష్ట్రాల ర్యాంకింగ్‌ను విడుదల చేశారు. ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాల్లో త్రిపుర మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత వరుసగా హిమాచల్ ప్రదేశ్, సిక్కిం ఉన్నాయి. లాజిస్టిక్స్ విషయంలో పరిమితులు ఉన్నప్పటికీ, ఈ రాష్ట్రాలు సాధారణ కేటగిరీ రాష్ట్రాలతో బాగా పోటీ పడ్డాయని నివేదిక పేర్కొంది. ప్రభుత్వం విడుదల చేసిన ర్యాంకింగ్స్ నివేదిక ప్రకారం.. ఒడిశా 0.836 ర్యాంకింగ్‌తో మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో ఉత్తరప్రదేశ్ (0.797), ఆంధ్రప్రదేశ్ (0.794) రాష్ట్రాలున్నాయి. ఈ జాబితాలో గుజరాత్ నాలుగో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత జాబితాలో చేర్చబడిన ఇతర రాష్ట్రాలు దాద్రా మరియు నగర్ హవేలీ, డామన్ డయ్యూ, మధ్యప్రదేశ్, బీహార్, కర్ణాటక, తమిళనాడు, జార ండ్ రాష్ట్రాలున్నాయి. ఇది కాకుండా కేరళ ర్యాంకింగ్ 11వ స్థానంలో ఉంది. తెలంగాణ 12వ స్థానంలో, మహారాష్ట్ర 13వ స్థానంలో, పశ్చిమ బెంగాల్ 14వ స్థానంలో, రాజస్థాన్ 15వ స్థానంలో నిలిచాయి. పంజాబ్ 16వ స్థానంలో నిలిచింది. దీనితో పాటు పంజాబ్ తర్వాత హర్యానా, ఛత్తీస్‌గఢ్, గోవా రాష్ట్రాలున్నాయి.

## జగిత్యాలలో ఘనంగా జగన్నాథ రథయాత్ర



**జగిత్యాల జూలై 05 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రానికి శ్రీ జగన్నాథ రథం శ్రీశ్రీ రాధా గోవర్ధనదారి మందిరము (ఇస్కాన్ మెట్పల్లి) వారి రథం చేరుకోగా స్థానిక దేవిశ్రీ గార్డెన్ నుండి యాత్ర ప్రారంభం అయింది. రథముపై ఆసీనులైన దేవి, దేవత మూర్తులకు మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ దంపతులు, దావ వసంత సురేష్,దంపతులు కౌన్సిలర్ అవారి శివకేసరి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు స్వామి వారి శేష వస్త్రాలతో ప్రజాప్రతినిధులను సత్కరించారు అనంతరం స్వామివారి రథం ముందు చీపురుతో ఊడుస్తూ రథానికి స్వాగతం పలికారు జెడ్పి చైర్ పర్సన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు. రథయాత్రకు స్వాగతం పలికారు. రథయాత్ర దేవిశ్రీ గార్డెన్ నుండి ప్రారంభమై సాయిబాబా గుడి, బైపాస్ రోడ్, కొత్త బస్టాండ్, ఎల్.జి. రామ్ లాడ్జ్, క్లాక్ టవర్, తహసిల్ చౌరస్తా, జమ్మిగద్దె మీదుగా దేవిశ్రీ గార్డెన్ చేరుకుంది. పట్టణ ప్రధాన కూడళ్ల వద్ద భక్తులు స్వామివారి రథమునకు స్వాగతం పలుకుతూ భజనలతో శోభాయాత్ర కొనసాగించారు. రథయాత్ర వెంట ప్రత్యేక వాహనంపై స్వామి వారి ప్రసాదాన్ని దారి వెంట భక్తులకు పంపిణి చేశారు. భక్తులు రథమును లాగుతూ తమ మనసులోకి భగవంతుని ఆహ్వానిస్తున్నట్లుగా, జన్మధన్యంగా భావించి భజనలు చేస్తూ రథమును ముందుకు కదిలించారు. రథం ముందు రంగవల్లులతో అలంకరించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వార్ల మూర్తులను దర్శించుకున్నారు.

## నేపాల్ లో జరిగే తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ ఆహ్వానం

**హైదరాబాద్ 05 జూలై (ప్రజామంటలు):** ఈ నెల 15 న నేపాల్ రాజధాని ఖాట్మండు



లో జరిగే హైదరాబాద్ తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ని ప్రత్యేకంగా మిసెస్ చారు దాస్, ఫౌండర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ సిడి ఫౌండేషన్ ఆహ్వానించారు.

## కాకతీయ వైభవ సప్తాహం

ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహణ

**హైదరాబాద్ 05 జూలై (ప్రజామంటలు):** కాకతీయుల చరిత్రను చాటి చెప్పేలా జూలై నెల 07 - 13వ తేది వరకు కాకతీయ సప్తాహం ను తెలంగాణ ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తలంపుతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ వినయ్ భాస్కర్ లు కలసి కాకతీయ వైభవ సప్తాహం కార్యక్రమాల బ్రోచర్ ను విడుదల చేశారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**జగిత్యాల జూలై 05 (ప్రజామంటలు):** ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ పనులను పర్యవేక్షించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ. బీట్ బజార్ యందు చేపట్టిన ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షించినారు. మార్కెట్ త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చుటకు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ స్వరూపరాణి గొల్లపల్లి రోడ్ మరియు బైపాస్ రోడ్ యందు అభివృద్ధి పనులను సందర్శించారు. వర్షాకాలము వచ్చిన దృష్ట్యా మురికి కాలువల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని తెలిపారు. బైపాస్ రోడ్ లో పిట్టింగ్ పనులను పర్యవేక్షించి వర్షాకాలం దృష్ట్యా మొక్కలు వేగవంతంగా నాటాలని తెలిపారు. వీరి వెంట డి.ఈ. రాజేశ్వర్, టి.పి.యస్. శ్యామ్ సుందర్ మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ధర్మపురి ఆసుపత్రిలోని ఆరోగ్య సేవల సిబ్బందికి అభినందన

**ధర్మపురి జులై 05 (ప్రజామంటలు):** ధర్మపురి హాస్పిటల్ లో నాన్-కమ్యూనికేబుల్




డిసీజెస్ ప్రోగ్రామ్ కోసం 100% లక్ష్యాన్ని సాధించినందుకు ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. స్టాఫ్ ప్రోగ్రాం స్వప్న స్టాఫ్ నర్సు ధర్మపురి మరియు హెల్త్ వర్కర్లు జె సుగుణ వెలుగొండ, ఆర్. శారద నేరెళ్ల, ఆశా వర్కర్లు శారద వెలుగొండ జి. సమేత, నేరెళ్ల, ఎస్. జయ మద్దునూర్ లను శాలువాలతో సత్కరించారు. జిల్లా ఉపవైద్యాధికారి డా. శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. ఎం. శ్రీనివాస్, ధర్మపురి మెడికల్ ఆఫీసర్ డాక్టర్. రమేష్ ఆరోగ్య ఎ. రాజేశం హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పి. సతీష్ కుమార్, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, (హెచ్ఎస్) సూపర్‌వైజర్ మనోరమ, అనితా కుమారి, వెంకటేష్ మరియు అందరూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని మోడీ గురించి మాట్లాడే అర్హత మంత్రి గంగులకు లేదు

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

**చొప్పదండి జులై 05 (ప్రజామంటలు):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ గురించి మాట్లాడే అర్హత మంత్రి గంగుల కమలాకర్ కు లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఆక్షేపించారు. చొప్పదండి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... నాలుగు, ఐదు ఏళ్లుగా కనీసం బీసీలకు రుణాలు ఇవ్వలేని దుస్థితిలో మన బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఉన్నారని అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ తప్ప ఏ జిల్లాల కార్యక్రమాలకు హాజరైన సందర్భాలు లేవని, ఆయన తెలంగాణ రాష్ట్రానికి మంత్రియా, లేక కేవలం కరీంనగర్ నియోజకవర్గానికే మంత్రా అని జనం ఆలోచిస్తున్నారని అన్నారు. కరీంనగర్ ఈ రోజు ఆకర్షణీయంగా మారుతుంది అంటే అది మన ఎంపీ సంజయ్ పోరాట ఫలితమే అని, కేంద్రం నుండి రూ.396 కోట్లు పలు విడతలుగా తెప్పించిన ఘనత సంజయ్ దేనని అన్నారు గల్లీ నుంచి ఢిల్లీ దాకా.. ఒక సామాన్యుడు సాధించిన విజయం ఎట్లుంటదనేది, హైదరాబాద్ సభలోనే తెలిసిందని అన్నారు. ఊర్లో ఉన్న ముసలాయన నుంచి దేశ ప్రధాని మోడీ దాకా, అందరూ ఇష్టపడే వ్యక్తిగా సంజయ్ అన్న గుర్తింపు పొందుతున్నాడని, రెయిన్బోలు పార్టీ అభ్యున్నతితో పాటు పార్లమెంటు అభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తున్నాడని అన్నారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆర్వోబిని 100 కోట్లతో ఎంపి సంజయ్ నిధులు ఇప్పిస్తే ఆ పేరు ఎక్కడ ఎంపీ సంజయ్ కి వస్తదోనని కనీసం రాష్ట్ర ప్రభుత్వ వాటా సహకారం పూర్తిగా శూన్యం అని అన్నారు. కరీంనగర్ పార్లమెంటుతో పాటు తెలంగాణ రాష్ట్రానికి ఏమి కావాలి ఏమి తేవాలనే ఆలోచన ఎంపీ బండి సంజయ్ ది అని, అందుకే ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి కేంద్ర మంత్రులను కలిసి, ఏదో ఒక అభివృద్ధి విషయమయ్యే వినతిపత్రం అందిస్తు ఇక్కడ అవసరాలను తెలియచెప్తున్నారని అన్నారు. బీసీలు ఆత్మగౌరవ



భవనాలు ఎక్కడ నిర్మించారో మంత్రి చెప్పాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఏం చేశాడనేది ఆ మంత్రికే తెలియాలి అని ఎద్దేవా చేశారు. మొన్నటికి మొన్న హుజురాబాద్ నియోజకవర్గంలో ఊరూరా బీసీ సంఘ భవనాలు కట్టిస్తామని ఇచ్చిన హామీ ఎక్కడ దాక వచ్చింది అని మంత్రి గంగుల కమలాకర్ ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేష్, ఉపాధ్యక్షులు గుండేటి శివశంకర్, యువమోర్చా అధ్యక్షులు తాడూరి శివకృష్ణ, దళిత మోర్చా అధ్యక్షులు వద్దూరు సుధాకర్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజన్నల తిరుపతి, నాయకులు రాజు, రాకేష్ పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

**కర్ణకంటి మంజులా రెడ్డి**

**చిగురుమామిడి జులై 05 (ప్రజామంటలు):** చిగురుమామిడి, లంబాడి పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మంజులక్క యువసేన చిగురుమామిడి మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కులు, ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సామాజిక, సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, సర్పంచ్ నాగెల్లి వకుళ లక్ష్మారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ వకుళ మాట్లాడుతూ విద్యార్థుల కి సంభదించిన మెటీరియల్స్ అందించి తన సేవ దృక్పధంను చాటారాని కొనియాడారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనందిస్తున్నారని గ్రామంలో ఉన్న విద్యార్థులు మన గ్రామ పాఠశాలలో చదవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రవేట్ పాఠశాల కు పంపియకుండా ప్రభుత్వ పాఠశాలకె తోలాలని కోరారు. తదుపరి నోట్ బుక్స్ వితరణ చేసిన సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని విద్యతోపాటు క్రీడా రంగాల్లో ముందుండాలని చదువుపై విద్యార్థులు దృష్టి సారించాలని, విద్యార్థులు కోటి పోటీతత్వంతో చదువుకొని గెలుపు కోసం ప్రయత్నించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ప్రతిభ చూపాలనే ఉద్దేశంతో నోటుబుక్కుల పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో స్ఫూర్తిదాయకం నింపుతుందని స్నేహభావంతో పాటు సేవ చేసే దృక్పథం అలవాటు పడుతుందని అన్నారు. మా కుటుంబ సభ్యులందరం కూడా ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నతమైన స్థానంలో ఉన్నామని గుర్తు చేశారు. విద్యార్థుల పట్ల అంకితం భావంతో పనిచేస్తున ఉపాధ్యాయులని ప్రత్యేకంగా



అభినందిస్తున్నాను అని అన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు, పాఠశాల యజమాన్య కమిటీ, విద్యార్థులు, తల్లిదండ్రులు మంజులరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగెలి వకుళ లక్ష్మారెడ్డి, సామాజిక సేవకురాలు మంజులరెడ్డి మంజులక్క యువసేన మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్ విద్యా కమిటీ చైర్మన్ బండరుపల్లి రాజు, వార్డ్ నెంబర్ లలిత, పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఉపాధ్యాయులు జ్యోతి, రజిత దేవి, మంజుల అక్క యువసేన సభ్యులు రవీందర్ రెడ్డి, శ్రావణ్, నాగరాజు, పవన్, సతీష్, శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లంచగొండి తనం, అవినీతి నిరోధమే కౌన్సిల్ లక్ష్యం

**మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రావు**

**జగిత్యాల జులై 05 (ప్రజామంటలు):** మానవహక్కుల ఉల్లాంఘన జరిగితే సంస్థ పక్షాన రాజీలేని పోరాటం చేస్తామని జాతీయ మానవహక్కుల కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయిలేని శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం శ్రీనివాస్ రావు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ.... మానవ హక్కుల కౌన్సిల్ ఒక విజన్ తో పనిచేస్తుందని చెప్పారు. సమాజంలో పెరిగిపోయిన అవినీతి, లంచగొండితనాన్ని రూపుమాపడమే కౌన్సిల్ లక్ష్యమని వెల్లడించారు. అందుకు సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని శ్రీనివాస్ రావు సూచించారు. జాతీయ మానవహక్కుల కౌన్సిల్ సభ్యులకు ఏదైనా అనుకొని ప్రమాదం జరిగినపుడు రూ.5 లక్షల ప్రమాదబీమా సౌకర్యం కల్పించేందుకు కౌన్సిల్ కృషిచేస్తుందని, త్వరలో అసౌకర్యం సభ్యులకు లభించనుందని తెలిపారు. అవినీతి, లంచగొండితనం, మానవహక్కుల ఉల్లాంఘన సంఘటనలు జరిగితే మా దృష్టికి తీసుకురావాలని ఈ విషయంలో ప్రజలకు చైతన్య సదస్సులు నిర్వహించేందుకు కృషి చేస్తామని శ్రీనివాస్ రావు తెలిపారు.

**రాష్ట్ర, జిల్లా కమిటీల్లో పలువురికి ప్రాధాన్యం:**

జాతీయ మానవహక్కుల కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జగిత్యాలకు చెందిన బాస మహేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బుగ్గారం మండలం చందయ్యపల్లె కు చెందిన మ్యాడం జలందర్ లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రావు మంగళవారం జగిత్యాలలో ప్రకటించారు. అలాగే కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా పి. శివకృష్ణ, కొమురం భీమ్ (ఆసిఫాబాద్) జిల్లా అధ్యక్షులు రాంటెక్ మనోహర్, కొమురం భీమ్ (ఆసిఫాబాద్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా దుర్గం శ్యాం రావు,




కొమురం భీమ్ జిల్లా అదనపు కార్యదర్శిగా కోమిరే ప్రవీణ్, జిల్లా సంయుక్త కార్యదర్శి (కొమురం భీమ్) గా కొందుర్ల అశోక్ లను నియమించామని తెలిపారు. జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అప్పం చిన్నారెడ్డి, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా కొంద్ర భీమేష్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొజ్జ ప్రకాష్, జగిత్యాల జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా పళ్ళికొండ అనిల్ లను నియమించినట్లు జాతీయ మానవహక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు అయిలేని శ్రీనివాస్ రావు ప్రకటించారు. అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేయాలని సూచించారు.

# యూఎస్‌పిఎస్ మహాధర్నా ను విజయవంతం చేయండి

జనగామ జూలై 05 (ప్రజామంటలు): ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని జులై 7 న హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద జరిగే ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ "మహాధర్నా" ని విజయవంతం చేయాలని జనగామ జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఇప్ప రాంరెడ్డి కోరారు. ధర్నా విజయవంతానికి చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా మండల నాయకులు వివిధ పాఠశాలలను సందర్శించిన సందర్భంగా మహా ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు లేవని, పదిహేడు సంవత్సరాలుగా పర్యవేక్షణాధికారులు లేక విద్యావ్యవస్థ కుంటుబడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టి, ఏర్పడిన ఖాళీలన్నింటిని నూతన నియామకాల ద్వారా భర్తీచేయాలన్నారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు 317 జి.వో. అమలు వలన నష్టపోయిన ఉపాధ్యాయుల అప్పీల్లను పరిష్కరించాలన్నారు. మన ఊరు మన బడి, ఆంగ్ల బోధనా పథకాలను ప్రారంభించినంత మాత్రాన సరిపోదని, పాఠశాలలలో సరిపడ ఉపాధ్యాయులను, పర్యవేక్షణాధికారులను నియమించాలన్నారు. నెల మొదటి రోజున వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. 2021 మార్చి 29,2022 మార్చి 10 న రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్వయాన బదిలీలు,



పదోన్నతులు చేపడతామని ఇచ్చిన మాటను నిలుపుకోలేదని విమర్శించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ జులై 7 న నిర్వహించే మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో దేవరుప్పుల మండల నాయకులు రాము, లక్ష్మన్ జీ, గోవర్ధన్, వరప్రసాద్, శ్రీలత, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ కు సముచిత పదవి

**సికింద్రాబాద్ జులై 05 ( ప్రజామంటలు):** హుజురాబాద్ ఎమ్మెల్యే,



సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర చేరికల సమన్వయ కమిటీ కన్వీనర్ పదవి ఇవ్వడం సముచితంగా ఉందని, ఈటల ఆధ్వర్యంలో రాష్ట్రంలో భారీగా బీజేపీ లో చేరికలు ఉంటాయని పలువురు నాయకులు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో పోరాటం చేసిన రాజకీయ అనుభవశాలి ఈటలకు చేరికల సమన్వయ కమిటీ కన్వీనర్ పదవికి సరైన న్యాయం చేస్తారని వారు అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ ను కలసి శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో సుప్రీం కోర్టు అడ్వకేట్, బీజేపీ లీగల్ సెల్ నాయకులు రమేశ్ ముదిరాజ్, ఆలిండియా ముదిరాజ్ కమిటి ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిడ్డకు పోలీస్ విశిష్ట సేవా మెడల్

**న్యూఢిల్లీ జులై 05 ( ప్రజామంటలు):** రాష్ట్రంలోని వనపర్తికి చెందిన ఉందకోటి రాముడికి ప్రతిష్టాత్మక పోలీస్ విశిష్ట సేవా మెడల్ దక్కింది. ఢిల్లీలో సోమవారం నిర్వహించిన ఢిల్లీ పోలీస్ కమిషనర్ డే 50వ వార్షికోత్సవంలో లెఫ్ట్ నెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేన చేతుల మీదుగా రాముడు ఈ మెడల్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పోలీస్ కమిషనర్ రాకేశ్ ఆస్థాన తదితరులు పాల్గొన్నారు.



రాముడు ప్రస్తుతం ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ (యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్)లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా డ్యూటీ చేస్తున్నారు. 1994 లో ఢిల్లీ పోలీస్ శాఖ లో కానిస్టేబుల్ చేరిన ఆయన అక్కడ కేసులను చేధించారు. 2013లో హైదరాబాద్, దిల్ సుఖ్నగర్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులను పట్టుకునేందుకు క్రియాశీలకంగా పనిచేశారు. 2012 నుంచి 2017 వరకు డిప్యూటేషన్ లో ఎన్ఐఏ కానిస్టేబుల్గా హైదరాబాదులో పనిచేశారు.

## సిసి డ్రైన్ పనులను పరిశీలించిన కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త

**జనగామ జూలై 05 (ప్రజామంటలు):** జనగామ మున్సిపల్ పరిధిలోని



27 వార్డులో గల రెడ్డి స్ట్రీట్ లో సిసి డ్రైన్ పనులను మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మంగళవారం పరిశీలించారు. నాణ్యమైన ముడి సరుకు, తగినంత ఇసుక, కంకర వేసి డ్రైన్ నిర్మించాలని కాంట్రాక్టర్లను సూచించారు. ఈ కార్యక్రమంలో జైన రమేశ్, మార్గం రవి, సురేష్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.



సిద్ధిపేట్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపెట్ మండలం అంతకపేట గ్రామంలో కరీంనగర్ డెయిరీ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ ను ప్రారభించిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్.

## అమ్మ నాన్న లేని చిన్నారులకు చేయూత

మానవత్వం చాటుకున్న మంజులా రెడ్డి

**హుస్నాబాద్ 05 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఆరెపల్లి వార్డ్ కు చెందిన చిన్నారులు కత్తుల మహేష్, రమేష్ వీరి తల్లిదండ్రులు కీ.శే. కత్తుల లచ్చవ్వ, కీ.శే. వెంకటయ్య పిల్లల చిన్నతనంలోనే చనిపోవడంతో, చిన్నారుల ఇద్దరు ఎవరు లేని వారు అయ్యారు. వారి కున్న స్థలంలో పునాదులు, గోడలు నిర్మాణం వరుకు ఉన్న ఇంటిని పూర్తి అవ్వడానికి సహాయం కోసం చిన్నారులు



సోషల్ మీడియా ద్వారా వేడుకున్న వార్తను చూసి చలించిపోయి, యువసేన సభ్యులు ద్వారా పరిస్థితిని తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులా రెడ్డి తక్షణమే స్పందించి, మంగళ వారం చిన్నారుల ఇంటికి వెళ్లి, పరిశీలించి ఇంటి పై కప్పు నిర్మాణానికి సంబందించిన రేకులను ఇప్పిస్తానని తెలిపారు. మంజులా రెడ్డి మాట్లాడుతూ.... చిన్నారులకు ఎప్పుడు అండగా ఉంటానని, బాగా చదువుకోవాలని నావంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. మంచి పనికి అందరు ఒక్కటై సహాయం అందచేస్తున్న హుస్నాబాద్, ఆరెపల్లి కాలనీ వాసులకి, సోషల్ మీడియా లో చూసి సహాయం అందచేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియచేశారు. స్పందించి వచ్చి సహాయం చేసిన మంజులరెడ్డి యువత, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వార్డ్ కౌన్సిలర్ మ్యాదరబోయిన శ్రీనివాస్, కాశ వేన సాంబరాజు, కాశవేన రమేష్, కోతర బోయిన పరశురాములు బాలయ్య, దేవేందర్ మహేష్ సిద్దు కాలనీ వాసులు, మంజులక్క యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ అలా.. కెసిఆర్ ఇలా !

ఇద్దరు సిఎంల పనితీరు భిన్నంగా ఉంది. ఎపిలో జగన్ ప్రధానికి దగ్గరగా ఉండడానికి ఇష్టపడుతున్నారు. తనకు కావాల్సినపనులను ప్రధానితో కలసి ఒప్పించి చేయించుకుంటున్నారనే అనుకోవాలి. తాజాగా మరోమారు ప్రత్యేకహోదాను ప్రస్తావించారు. విపక్షాల నుంచి ఎదురవుతున్న ఒత్తిడి నుంచి తప్పించుకోవడానికి ఓ వినతిపత్రం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అయినా మోడీ ఎపికి కూడా పెద్దగా ఒరగ బెట్టిందఏమీ లేదు. తెలంగాణకు అంతకన్నా చేసిందేమీ కూడా లేదు. అయితే తెలంగాణలో అలా జరగడం లేదు. బెదిరింపు రాజకీయాలకు కెసిఆర్ తెగించారు. మోడీని సిఎం కెసిఆర్ మాత్రం ఎంతగా దూరం పెడదామా అని ఆలోచిస్తున్నారు. ఆదివారం హైదరాబాద్ పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ ఎపికి వెళ్లారు. అక్కడ ఘనంగా స్వాగతం లభించింది. ప్రధానమంత్రి గత ఆరు నెలల వ్యవధిలో మూడు సార్లు తెలంగాణకు వచ్చారు. వచ్చిన ప్రతిసారి ప్రధాని మోడీకి స్వాగతం పలికేందుకు సీఎం కేసీఆర్ వెళ్లకుండా, రాష్ట్ర మంత్రిని పంపడం రాజకీయవర్గాల్లో చర్చకు దారితీసింది. మోడీ మొదటిసారి వచ్చిన ప్పుడు ఢిల్లీ పర్యటనలో ఉండగా.... రెండోసారి కర్ణాటకకు వెళ్లి మాజీ పీఎం దేవెగౌడ, మాజీ సీఎం కుమారస్వామితో భేటీ అయ్యారు. ఆ రెండుసార్లు రాష్ట్రంలో అందుబాటులో లేనని సందేశాన్ని పంపిన కేసీఆర్.. మూడోసారి బాహాటంగా మోడీపై వ్యతిరేకతను వెళ్లగక్కారు. జులై 2న మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయంలో దిగిన ప్రధాని మోడీని స్వాగతించడానికి గులాబీ బాస్ వెళ్లలేదు. మోడీ హైదరాబాద్ చేరుకోవడానికి కాసేపు ముందు విమానం దిగిన విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు కేసీఆర్ స్వయంగా ఘనస్వాగతం పలికారు. పార్టీ శ్రేణులతో హైదరాబాద్‌లో భారీ ర్యాలీలు తీయించారు. హైదరాబాద్ పర్యటన అనంతరం ప్రధాని మోడీ సోమవారం ఏపీకి వెళ్లారు. గన్నవరం విమానాశ్రయంలో దిగిన ప్రధానికి సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ ఘన స్వాగతం పలికారు. ఆయనతో కలిసి భీమవరంలో జరిగిన 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోడీని ఎంత తిడితే అంత మైలేజీ పెరుగుతుందనుకున్న భావనలో టీఆర్ఎస్ ఉన్నట్లు కనిపిస్తోంది. అందుకే కెసిఆర్ విమర్శలు మొదలు పెట్టగానే కెటిఆర్,మంత్రులు విమర్శలు చేస్తున్నారు. గురివింద చందంగా తమ నలుపును మరచిపోయి తామంతా తెలంగాణకు బ్రహ్మాండంగా చేస్తున్నామన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి విజయ సంకల్ప సభకు వారం ముందు నుంచే టీఆర్ఎస్ బీజేపీని రెచ్చగొట్టేలా వ్యవహరిస్తూ వస్తోంది. కెటిఆర్ ట్విట్టర్ వేదికగా నిత్యం దండకం సాగిస్తున్నారు. విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతుపై అప్పటి వరకు మౌనం వహించిన టీఆర్ఎస్ అకస్మాత్తుగా గొంతు విప్పింది. సభకు సరిగ్గా వారం రోజుల ముందు జూన్ 26న యశ్వంత్ సిన్హాకు మద్దతు ఇస్తున్నట్లు గులాబీ దళం ప్రకటించింది. యశ్వంత్ సిన్హా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు.. రాత్రికి రాత్రే మంత్రి కేటీఆర్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. జూన్ 27న జరిగిన యశ్వంత్ సిన్హా నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌లతో చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. ఇక 'విజయ సంకల్ప సభ' కోసం ప్రధాని మోడీ హైదరాబాద్‌కు వచ్చే రోజే జులై 2న .. విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా రంగంలోకి దింపారు. ప్రధాని నరేంద్రమోడీ మోడీకి స్వాగతం పలికేందుకు రాష్ట్ర మంత్రిని పంపిన సీఎం కేసీఆర్.. విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు స్వయంగా వెళ్లి ఘనంగా స్వాగతం పలికారు. అంతేకాదు.. హైదరాబాద్ లో టీఆర్ఎస్ శ్రేణులతో భారీ ర్యాలీలు



తీయించారు. రాష్ట్రపతి ఎన్నికలకు రాజకీయరంగు పులిమేలా వ్యవహరించారు. అంతేగాకుండా జులై 2న ఏర్పాటుచేసిన యశ్వంత్ సిన్హా పరిచయ కార్యక్రమం లో.. ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకుని కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని కూడా మహారాష్ట్ర తరహాలో కూల్చేస్తారట.. అదే జరిగితే మాకు ఫ్రీ టైమ్ దొరుకుతుంది. కేంద్ర సర్కారును కూడా ఢిల్లీ నుంచి దించేస్తాం అని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతలు రెండు రోజులు తనపై ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తారని సాక్షాత్తూ కేసీఆరే అన్నారు. మరోవైపు బీజేపీ సభకు ప్రచారం కల్పించకుండా హైదరాబాద్ అంతటా టీఆర్ఎస్ హోర్డింగులతో నింపేశారు. ఈ క్రమంలో కేసీఆర్ వ్యాఖ్యలు, టీఆర్ఎస్ వ్యవహారశైలిని టార్గెట్ చేస్తూ మోడీ ప్రసంగం ఉండొచ్చన్న వాదనలు వినిపించాయి. అయితే ఊహించని విధంగా మోడీ పొలిటికల్ కామెంట్ల జోలికి వెళ్లలేదు. కేవలం తెలంగాణకు చేస్తున్న అభివృద్ధి, నిధుల కేటాయింపులను మాత్రమే ప్రస్తావించారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్రం వాటా ఉందని చెప్పకనే చెప్పారు. మోడీ ఇలా మాట్లాడుతారని కేసీఆర్ కూడా ఊహించి ఉండకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మోడీ ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ కేసీఆర్ ఊసెత్తకుండా ప్రసంగం ముగించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపైనే మోడీ తన ప్రసంగంలో ఫోకస్ చేశారు. పేదలు, రైతులు అణగారిన వర్గాల అభ్యున్నతిని చేస్తున్న కృషిని, కరోనా కాలంలో చేపట్టిన సహాయక చర్యల్ని వివరించారు. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రాష్ట్రంలో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు తదితర అంశాలను మాత్రమే మోడీ హైలైట్ చేశారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి.. తెలంగాణ ప్రజలు కూడా ఆ తరహా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుం టున్నారనే అంశం ఒక్కటే మోడీ స్పీచ్‌లో రాజకీయంగా ఉందని అనిపించారు. కేసీఆర్, టీఆర్ఎస్ టార్గెట్‌గా మోడీ ప్రసంగం సాగుతుందని కేసీఆర్ సహా అందరూ భావించినా అందుకు పూర్తి భిన్నంగా జరిగింది. ఎందుకిలా జరిగిందన్న తర్జనభర్జనలో ఇప్పుడు టిఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. మోడీని ఏకిపారేద్దామని సిద్దంగా ఉన్న వీరికి అసలు దొరక్కుండా పోయారన్న భావన ఉంది. రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారివి. బిజెపి వ్యూహంలో కూడా ఇది ఓ భాగం అయి ఉండవచ్చు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# నువ్వు నాకు నచ్చలేదు

సుబ్బరాజు ఇంటిల్లిపాదిని తెల్లవారుజామునే నిద్ర లేపాడు. అందరిని తరుముతూ హడావిడి చేస్తున్నాడు. "మీ చాదస్తం పాడుగాను ,ప్రశాంతంగా ఉండనివ్వరా " సూర్యకాంతం విసుక్కుంది.

"ఏంటి...ఆ..అపశకునం కూతలు ,వచ్చేవారు మీ అమ్మ తరపులా అల్లాటప్పావారు కాదు.నోరు మూసుకుని చెప్పింది చెయ్యి " సుబ్బరాజు గయ్యి మన్నాడు. "ఆపండి సంత గోల "అప్పుడే నిద్రాభంగం నుండి తేరుకున్న సునీల్ అన్నాడు.

"అవునురా,తండ్రీ సంపాదన మీద ఆధారపడే నీలాంటోనికి కూడా నేను లోకువ అయ్యాను రా " సుబ్బరాజు,సునీల్ మధ్యన మాటల తూటాల శబ్దానికి చెవులు పగిలిపోతాయనే భయంతో రమ్య ఇంటి నుండి బయటకు పరుగెత్తింది.

సుబ్బరాజు బ్యాంకు లో మేనేజర్. అతనికి చిన్నప్పటి నుండి అమెరికా వెళ్లి ఉద్యోగం చేయాలని విపరీతమైన కోరికుండేది. తల్లిదండ్రులు తమని విడిచిపెట్టి పోవడానికి ఇష్టపడ లేదు. తరాలు తిన్న తరగని ఆస్తిని సంపాదించి సుబ్బరాజు చేతిలో పెట్టి ఏదో పని ఉన్నట్లు ఒకరెనుక ఒకరు తొందరగానే వెళ్లిపోయారు. తానోటి తలిస్తే, దైవమోటి ఇచ్చాడని బ్యాంకు ఉద్యోగంతో బండి లాగుతున్నాడు.

సూర్యకాంతం ను పెళ్లి చేసుకుని,సునీల్ రమ్యలకు తండ్రి అయ్యాడు. క్లర్క్ నుండి మేనేజర్ అయ్యాడు కాని అమెరికా కోరిక మాత్రం తగ్గలేదు.కొడుకుని అమెరికా పంపించి ఆ ముచ్చట తీర్చుకోవాలని సునీల్ ని బోలెడు డబ్బులు తగలేసి పెద్ద కాలేజీలో పేమెంట్ సీటు తీసుకుంటే,ఆ ప్రబుద్ధుడు బ్యాక్ లాగ్ సబ్జెక్టు లతో మూడేళ్ళ నుండి వీర పోరాటం చేస్తున్నాడు. తన ఆశలు ఆవిరి చేసిన కొడుకుతో రోజు గొడవ పడుతున్నాడు.

ఇలా కాదని యంబీఏ చదువుతున్న రమ్య కు విదేశీ సంబంధాలు చూసి అమెరికా పంపాలని దృఢ సంకల్పంతో అలుపెరుగని ప్రయత్నం చేసాడు సుబ్బరాజు. మ్యారేజ్ బ్రోకర్ ద్వారా ఒక సంబంధం వచ్చింది. అబ్బాయి తల్లిదండ్రులు ఇండియా లోనే ఉన్నారు.అబ్బాయి నిరంజన్ మాత్రం అమెరికా లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.

సుబ్బరాజు కంటే నిరంజన్ రెండు ఆకులు ఎక్కువే చదివాడు. నిరంజన్ పెట్టిన



కండిషన్లకు సుబ్బరాజు గంగిరెద్దులా తల ఊపాడు. ఈరోజే రమ్యను చూడడానికి నిరంజన్ వస్తున్నాడు. వారం రోజుల నుండి సుబ్బరాజు నిద్రపోవడం లేదు.తన కల నెరవేరువుతుందనే ఆశతో ఉబ్బితబ్బువుతున్నాడు.పది గంటలకు నిరంజన్,తల్లిదండ్రులు, మేనమామ తో వచ్చాడు.సుబ్బరాజు ఎదురెళ్ళి స్వాగతించి అతిథి మర్యాదలు ఘనంగా చేసాడు.

పెళ్లి చూపుల్లో రమ్య నిరంజన్ కు నచ్చింది.నిరంజన్ తన కండిషన్లు చెప్పడం మొదలెట్టాడు. " మీ అమ్మాయి నాకు నచ్చినట్లే. మీ ఆస్తిలో నాకు సగం వాటా ఇవ్వాలి పెళ్లి రెండు కోట్లతో గ్రాండ్ గా జరిపించాలి..మీరు ఎప్పుడు కూడా అమెరికా రాకూడదు. మీరు మమ్మల్ని ఇక్కడకు రమ్మని ఫోన్ చేయవద్దు. మా ఇష్టం ఉంటే వస్తాము, లేకుంటే రాము మా పేరెంట్స్ ని కూడా మీరే చూడాలి. వారు ఇక్కడే ఉంటారు. మీ అమ్మాయి చేసే సేవ మీరు చేయాలి కదా ! "

"అన్ని మేము చేస్తే మీరేమి వెలగబెట్టుతారో " వెటకారంగా అన్నాడు సునీల్.

" ఇతడు నన్ను ఇన్సల్ట్ చేస్తున్నాడు.అమెరికా సంబంధము అంటే ఏమనుకున్నారు.నేను ఊ.. అంటే క్యూ కడతారు"కోపంగా అన్నాడు నిరంజన్.

"వాడొట్టి జులాయి వెధవ,వాని మాటలు పట్టించుకోకు "బ్రతిమాలాడు సుబ్బరాజు. మళ్లీ చెప్పడం ప్రారంభించాడు నిరంజన్. అతని మాటలకు అడ్డుచెబుతూ "నేను ఒక్క విషయం మాట్లాడవచ్చా ? " రమ్య లేచి అంది. ఏంటో చెప్పుమన్నట్లు సైగ చేసాడు నిరంజన్.

"నువ్వు నాకు నచ్చలేదు "విసురుగా అని లోపలికి వెళ్ళింది రమ్య. "వ్వా...వ్వాట్ " షాక్ తిన్నవాడిలా నోరు తెరిచాడు నిరంజన్. దయచేయండి అన్నట్లు సూర్యకాంతం రెండు చేతులు జోడించింది."మీ కోసం క్యూ కడతారు కదా,అందులో ఎవరినైనా చూసుకోండి ,వెళ్ళండి "వ్యంగంగా సునీల్ అనేసరికి నిరంజన్ తల కొట్టేసినట్లయింది. ఏదో చెప్పబోతుంటే నిరంజన్ తల్లిదండ్రులు చేతులు పట్టుకుని "ఎంత అమెరికా లో ఉంటే మాత్రం ,అందరు నువ్వు చెప్పినట్లు వింటారనుకోకు ,చేసిన ఘన కార్యం చాలు," లాక్కెళ్లారు.

నిమిషాల వ్యవధిలో ఏమి జరుగుతుందో అర్థం గాని అయోమయ ప్రేక్షకుడిలా సుబ్బరాజు కూలుతున్న ఆశల సౌధాన్ని చూసి బిత్తరచూపులు చూస్తూ సోఫాలో కూలబడ్డాడు.

# హైదరాబాదీ క్రికెట్ ఆల్ రౌండర్ జయసింహ

## జూలై 6... ఎం.ఎల్.జయసింహ వర్ధంతి

భారత దేశంలో క్రికెట్ అంతగా ప్రాచుర్యం పొందని రోజుల్లోనే స్టైలిష్ క్రికెటర్ గా తెరపైకి వచ్చిన సాటిలేని మేటి హైదరాబాదీ క్రికెట్ లెజెండ్ ఎం. ఎల్.జయసింహ. పదిహేనేళ్ల వయసులోనే హైదరాబాద్ జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఆడిన తొలి మ్యాచ్ లో తొంభై పరుగులు సాధించి, అందరి దృష్టినీ ఆకర్షించాడు. క్రికెట్ ప్రపంచంలో "కలివేటెడ్ స్టైలిస్ట్"గా గుర్తింపు పొందిన ఎం.ఎల్.జయసింహగా చిరపరిచితులైన మోటగానహళ్ళి లక్ష్మీనరసు జయసింహ సికింద్రాబాద్ లో 1939 మార్చి 3న జన్మించాడు. అయన చదువు సంధ్యలన్నీ ఇక్కడే సాగాయి, హైదరాబాద్ జట్టు తరఫునే ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.... ఇలా అన్ని అంశాల్లోనూ రాణించి ఆల్ రౌండర్‌గా సత్తా చాటుకున్నాడు. క్రికెట్లో ఇప్పటి రికార్డులతో పోల్చి చూస్తే జయసింహ రికార్డులు పెద్దగా అనిపించక పోవచ్చు. అయితే, అప్పటి పరిస్థితుల్లో ఆయన సాధించిన రికార్డులు తక్కు వేమీ కాదు. అప్పట్లో ఆధునిక క్రికెట్ కోచింగ్ సౌకర్యాలు అంతంత మాత్రమే. ఇప్పటిలా అప్పట్లో క్రికెటర్లకు ఆకర్ష ఆకర్షణీయమైన ఆదాయావకాశాలు ఉండేవి కాదు. అలాంటి పరిస్థితుల్లో రాణించడం అంత తేలిక కాదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో తొలి మ్యాచ్లోనే తొంభై పరుగులతో శుభారంభం చేసిన జయసింహ, ఆ తర్వాత మద్రాస్, మైసూరు జట్లతో ఆడిన మ్యాచ్లలో సెంచరీలు కొట్టాడు. అదే సీజన్లో రంజీ మ్యాచ్ లలో బౌలర్‌గా కూడా రాణించి, ఇరవై వికెట్లు తీసి, 1959లో ఇంగ్లండ్ కు వెళ్లిన భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించు కున్నాడు. లార్డ్స్ మైదానంలో తొలి అంతర్జాతీయ టెస్ట్ ఆడాడు. తొలి టెస్ట్ లో విఫలమైనా, ఆ తర్వాతి రెండు టెస్ట్ మ్యాచ్ లలోనూ రాణించి, క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు.

ఒక టెస్ట్ మ్యాచ్ లో వరుసగా ఐదురోజులూ బ్యాటింగ్ చేసిన తొలి క్రికెటర్ గా జయసింహ ఘనత సాధించాడు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి క్రికెటర్ జయసింహ అయితే, ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్ రవిశాస్త్రి. ఆస్ట్రేలియా జట్టుపై 1960లో కలకత్తాలో ఆడిన మ్యాచ్ లో జయసింహ తొలిరోజు ఆట ముగిసే సమయంలో బ్యాటింగ్ ప్రారంభించాడు. రెండో రోజు ఇరవై పరుగుల వద్ద ఉండగా, ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. సెకండ్ ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి మళ్లీ బ్యాటింగ్ అవ కాశం వచ్చింది. నాలుగో రోజంతా బ్యాటింగ్ చేసి



59 పరుగులు చేశాడు. చివరిగా ఐదో రోజు 74 పరుగుల వద్ద ఔటయ్యాడు, రెండేళ్ల తర్వాత పాకిస్తాన్ జట్టుపై కాన్పూర్ లో ఆడిన టెస్ట్ మ్యాచ్ లో ఒక సింగిల్ రన్ కోసం తొందర పడి 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. తొలి నాళ్లలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మన్ గా ఉన్న జయసింహ, క్రమంగా ఓపెనర్‌గా ఎదిగాడు. ఓపెనర్‌గానే ఇంగ్లాండ్, శ్రీలంక జట్లపై సెంచరీలు చేశాడు.

వెస్ట్ ఇండీస్ పై 1970 – 71 లో చివరి టెస్ట్ సిరీస్ ఆడిన జయ సింహ, జూనియర్లకు మార్గదర్శిగా ఉండేవాడు. ఆటలో జయసింహ ఇచ్చిన సలహాలు విలువైనవని మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ కొనియాడటమే ఇందుకు నిదర్శనం. మరో మాజీ కెప్టెన్ నవాబ్ మహమ్మద్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ (టైగర్ పటౌడీ) సైతం జయసింహ నాయకత్వంలో పలు మ్యాచ్ లు ఆడాడు. 'లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ బ్యాటింగ్ శైలిలో జయసింహనే గురువుగా పరిగణించేవాడు. క్రికెటర్ గా విరమించుకున్నాక కొన్నాళ్లు సెలెక్టర్ గా, శ్రీలంక పర్యటనలో భారత జట్టుకు మేనేజర్ గా వ్యవహరించాడు. కొన్నాళ్లు కామెంటేటర్ గానూ ఆటతో బాంధవ్యాన్ని కొనసాగించిన జయసింహ, 1999 జూలై 6న లంగ్ కేన్సర్ తో సైనిక్ పురిలోని తన నివాసంలో కన్ను మూశాడు.

జయసింహ ట్రాక్ రికార్డును చూస్తే...జయసింహ 39 టెస్టు మ్యాచులలో 2056 పరుగులు చేసి, 30.68 బ్యాటింగ్ సరాసరి సాధించాడు. 3 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు సాధించి, 129 అత్యధిక స్కోరు సాధించాడు. అలాగే 2097 బంతులు బౌలింగ్ చేసి, 92.11 బౌలింగ్ సరాసరితో 9 వికెట్లు సాధించాడు. 54 పరుగులు ఇచ్చి 2వికెట్లు తీసుకున్నట్లు, 27 క్యాచ్ లు పట్టినట్లు నమోదై ఉంది. అలాగే 245 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లు ఆడి, 37.44 బ్యాటింగ్ సరాసరితో 13,526 పరుగులు చేసి, 359 అత్యధిక స్కోరుతో 33 సెంచరీలు, 65 అర్ధ శతకాలు సాధించాడు. 37771 బంతులు వేసి, 431 వికెట్లు పడగొట్టి, 29.86 సరసరితో 3 మ్యాచుల్లో... ఒక ఇన్నింగ్స్ లో 10 వికెట్లు, 18 మ్యాచుల్లో... ఇన్నింగ్స్ లో 5వికెట్లు తీసి, 45పరుగులు ఇచ్చి 7వికెట్లు ఇన్నింగ్స్ లో తీసిన, 157 క్యాచ్ లు పట్టిన రికార్డు సొంతం చేసుకున్నాడు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# చైనా కంపెనీ వివోపై ఇడి తనిఖీలు

న్యూఢిల్లీ,జూలై5(ప్రజామంటలు): చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీ వీవో మనీల్యాండరింగ్ కేసులో ఇవాళ 44 చోట్ల ఈడీ తనిఖీలు నిర్వహించింది. మనీల్యాండరింగ్ చట్టంలోని వివిధ సెక్షన్ కింద సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ, యూపీ, మేఘాలయా, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఈ తనిఖీలు జరిగాయి. వీవోతో పాటు సంబంధిత కంపెనీల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.

# నాడు న్యూస్ రీడర్‌గా రాణించిన నేటి అధ్యాపకులు, వ్యాఖ్యాత, కవి డాక్టర్ వేముల సదానందం

సువిశాలమైన ప్రపంచంలో ఎక్కడ ఏ సంఘటనలు,వింతలు, విశేషాలు, ఆశ్చర్య, అద్భుత కార్యాలు మరెన్నో జరిగినా సమాజానికి చేరవేయడంలొ దృశ్య శ్రవణ ప్రసార మాధ్యమాలదే ప్రధాన భూమిక అనేది జగమెరిగిన సత్యం. ఇలాంటి కథనాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో విడమరచి వివరించడానికి భాష మరియూ వ్యాఖ్యానం పైచేయిగా నిలుస్తాయి. వ్యాకరణ శుద్ధితో వినసొంపుగా అర్థవంతంగా మాట్లాడే విధానం, ఆసక్తి రేపే ఆకర్షణీయమైన వార్తలు విజ్ఞానానికి మూలం. ఇలాంటి వార్తలు చదివే వ్యాఖ్యాత ముఖ కవళికలతో పరిచయం చేసి మరోమారు వీరి నోటి నుండే వార్తలు వింటే ఎంత బాగుంటుందోనని శ్రోతల అభిమానం చూరగొనే వారు కొద్ది మంది మాత్రమే కనిపిస్తారు. అ కొద్ది మందిలో ఒకరై...నాడు న్యూస్ రీడర్‌గా రాణించారు,నేడు అధ్యాపకులుగా తరగతి గదులలో విద్యార్థులను ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చిదిద్దుతూనే సమాజ మార్పుకోసం సాహిత్య రంగంలో కవితలను సృజిస్తూ జనగామలో స్థిరపడిన అధ్యాపకులు, వ్యాఖ్యాత, కవి డాక్టర్ వేముల సదానందం. ఎం.ఎస్సీ మాథ్స్, ఎం.ఎస్సి, సైకాలజీ, ఎం. ఏ ఆస్ట్రాలజీ, ఎం.ఇడి, పి.హెచ్.డి. పూర్తి చేశారు.

తెలంగాణ రాష్ట్రములోని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు నుండి బీఈడీ కళాశాలలో అధ్యాపకులుగా సేవలందించేందుకు సదానందం జనగామ కు వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. తెలుగులో వార్తలు చదవడమంటే సదానందంకు ఎంతో ఇష్టం.

ఈ నేపథ్యంలో సిటీ కేబుల్, జె.ఎన్. టీవీ లాంటి లోకల్ ఛానళ్లలో వార్తలు చదివి మంచి గుర్తింపు పొందిన సదానందం పాటలు పాడే గాయకుడు కూడా. మానవ జీవిత పరిణామక్రమంలో కళ, సాహిత్యం ముడిపడి ఉన్నాయని నమ్ముతూ అందుకే ప్రతి వ్యక్తి సహజంగా కళాకారుడే అన్న అభిప్రాయంతో కళలపై అమితమైన ప్రేమ కలిగి ఉన్న చక్కని సృజనశీలి సదానందం. 'దేశభాషలందు తెలుగు లెస్స' అంటూ మాతృ భాషపై ఉన్న మమకారంతో గట్టి పట్టుదలతో అనేక సాహితి, సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు, సమావేశాలు, ఉత్సవాలు, వేడుకలు, అవతరణ దినోత్సవం లాంటి కన్నుల పండుగగా జరిగే ఎన్నో వేడుకల్లో తనదైన శైలిలో వ్యాఖ్యాతగా వ్యవహరించి ప్రముఖుల ప్రశంసలు, మన్ననలు పొందిన నాటి న్యూస్ రీడర్, నేటి కవి, వ్యాఖ్యాత సదానందం.

జి. వై. గిరి ఫౌండేషన్, కవి హృదయం సాహిత్య వేదిక సంయుక్తంగా జనగామలో నిర్వహించిన మాతృభాష దినోత్సవం సందర్భంగా "తెలంగాణ భాషలో ముచ్చట్లు" కార్యక్రమం లో



అచ్చమైన తెలంగాణ మాండలీకాలతో మేడారం జాతర వెళ్లి వచ్చిన తీరు స్వీయానుభవం రాసి వినిపించిన కథనం అనాటి కవులను, కళాకారులను అలరించి ఆ కార్యక్రమానికి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. టీచర్ ఎడ్యుకేటర్ గా వందలాది మంది, బి.ఇడి, డి.ఇడి విద్యార్థులకు సైకాలజీ, గణిత బోధనా పద్ధతులు సబ్జెక్ట్ లను బోధించారు . తన బోధన ద్వారా ఎంతో మంది చాత్రోపాధ్యాయులను అధ్యాపక వృత్తిపై ఆసక్తి కలిగించి ఇదే వృత్తిలో కొనసాగి స్థిర పడేలా వెన్నుతట్టి ప్రోత్సహించిన సదానందం స్ఫూర్తిదాయకమైన ప్రేరణ కలిగించారు. అంతే కాదు ముత్యాల్లాంటి అక్షరాలతో అందమైన తెలుగు చేతి వ్రాత వ్రాయడం ఆయన సొంతం. బోధనారంగంలో తన గురువు ప్రొఫెసర్ ఎస్. రామ్ కిషన్ రావు నిరంతర పర్యవేక్షణ, మార్గదర్శకత్వంలో గత 25 సంవత్సరాలుగా అధ్యాపక వృత్తిలో సదానందం కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఇంటర్, హైస్కూల్ స్థాయిలో విద్యార్థులకు గణిత శాస్త్రం బోధిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ఇదే క్రమంలో తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం,టిపియుస్ నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు అందుకున్నారు.

సంతోషం కలిగినా, బాధ కలిగినా కవితాత్మకంగా వ్యక్తపరిచి సంతృప్తిని పొందే సదానందం వివిధ సందర్భాలలో అనేక రకాలుగా " సావధాన్", "ఆదర్శం", "అనురాగమా నీవెక్కడ", "జ్ఞాపకం", " పరవశం", "ఆర్తనాదం", "ఆకాంక్ష", "ప్రయాణం" లాంటి శీర్షికలతో సందర్భోచితంగా అనేక కవితలు వ్రాసారు. పలు జాతీయ స్థాయి విద్యా సెమినార్ లలో పాల్గొని వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలు సమర్పించారు.

ఉన్నత విద్యను అభ్యసించడంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి 2013 సం.లో విద్యా విభాగం నుండి ప్రొఫెసర్ మధుమతి పర్యవేక్షణలో డాక్టరేట్, పి.హెచ్ డి పట్టా అందుకున్నారు సదానందం.

తెలుగు సాహిత్యంలోనీ నానీల ప్రక్రియపై ప్రత్యేక ఆసక్తితో సుమారు 150కి పైగా నానిలతో పుస్తక రూపంలో తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కళారహితమైన జీవితం ఉండదని, కళ మానవుని జీవన విధానం తో ముడిపడి ఉంటుందని,అది మనిషిని ఆత్మ విశ్వాసంతో,ఆత్మ సంతృప్తితో ముందుకు నడిపిస్తుంది అని బలంగా నమ్ముతూ అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ కవిగా, వ్యాఖ్యాతగా పేరు ప్రఖ్యాతులు పొందుతున్న డాక్టర్ వేముల సదానందం ముందు ముందు మరిన్ని కీర్తి శిఖరాలు అధిరోహించాలని ఆశిద్దాం.

గుడికందుల కృష్ణ, 9440973305
ప్రజామంటలు రిపోర్టర్, జనగామ

# సీజనల్ వ్యాధులపై ప్రభుత్వం అప్రమత్తం

**మొదటిపేజీ తరువాయి..**

వ్యాధులపై మూడంచెల వ్యూహం అవలంభించాలని అధికారులకు సూచించారు మంత్రి హరీష్‌రావు..సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించిన హరీష్‌రావు.. ప్రజల్లో



అవగాహన, పరీక్షలు చేయడం, చికిత్స అందించడం వ్యూహంగా సాగాలన్నారు.. అవసరం అయిన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.. స్కూల్స్, హాస్టల్స్ లో పారిశుద్ధ్యం, భోజనం విషయంలో జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించిన ఆయన.. పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక, పంచాయతీ రాజ్ సహా, ఇతర శాఖలు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు మంత్రి హరీష్‌రావు.. కరోనా, సీజనల్ వ్యాధుల లక్షణాలు ఒకేలా ఉంటాయి.. పరీక్షలు విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అయితే, స్వరాష్ట్రంలో క్రమంగా తగ్గిన సీజనల్ వ్యాధుల ప్రభావం తగ్గిందన్నారు హరీష్‌రావు.. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహం, అనుసరించిన విధానాలు ఫలించాయన్నారు.. పల్లె ప్రగతి, డంపింగ్ యార్డులు, గ్రామానికి ఒక ట్రాక్టర్ ఏర్పాటు లాంటివి మంచి ఫలితాలు ఇస్తున్నాయని వెల్లించారు.. మలేరియా రహిత రాష్ట్రంగా తెలంగాణ అడుగులు వేస్తున్నట్లు కేంద్రం నుండి ప్రశంసలు దక్కాయని.. ఏటూరు నాగారం, ఉట్నూర్, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్ ఐటిడిఏల పరిధిలోని జిల్లాల్లో సీజనల్ వ్యాధులపై నిర్వహించిన సమీక్షలో మంత్రి హరీష్‌రావు తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి పూర్తి నియంత్రణలో ఉండేలా చూసుకోవాలని హరీశ్‌రావు సూచించారు. ఒకట్రెండు కేసులు నమోదు కాగానే ఆ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించాలి. అవసరం ఉన్న చోట ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేయాలి. సత్వర చికిత్స అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తిచెందడం కారణంగా వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులకు కారణమవుతాయి. అలా జరగకుండా చూసుకోవాలని మంత్రి చెప్పారు. ఏటూరు నాగారం, ఉట్నూర్ , భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్ ఐటిడిఏల పరిధిలోని జిల్లాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. మనం ఒక ప్రణాళిక ప్రకారం గిరిజన ప్రాంతాల్లో ఈ సీజనల్ వ్యాధుల బారి నుండి ప్రజలను కాపాడుకోవాలి. కరోనా లక్షణాలు, సీజనల్ వ్యాధుల లక్షణాలు దాదాపు ఒకే విధంగా ఉంటాయి కాబట్టి నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు నిర్వహించాలి. సమీపంలోనీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల పరీక్షలు చేసే వెసులుబాటు ఉంది. ఐటిడిఏ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేయడం, అత్యవర పరిస్థితులు ఎదుర్కొనేలా ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేసుకోవడం, సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవటం వంటివి చేయాలని సూచించారు. 108 వాహనాలు వెళ్ళలేని ప్రాంతాలు ముందే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వాగులు పొంగటం, రోడ్లు ధ్వంసం అవడం వల్ల కొన్ని గిరిజన ప్రాంతాల్లో రోడ్డు కనెక్టివిటీ పోయే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు వ్యాధుల బారిన పడ్డ రోగులతో పాటు గర్భిణుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. బర్త్ వెయిటింగ్ రూమ్‌లను సద్వినియోగ పరుచుకోవాలని హరీశ్‌రావు చెప్పారు. జబ్బుల బారిన పడ్డ వారిని గుర్తించడంతోపాటు చికిత్స అందించడం ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించడం వంటివి చేయాలి, వారు పూర్తిగా కోలుకునే దాకా పర్యవేక్షణ కొనసాగించాలని హరీశ్‌రావు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీరాజ్ శాఖ, వైద్యశాఖలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలదే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రోజువారి నివేదికలు తెప్పించుకొని క్షేత్రస్థాయిలో నమోదవుతున్న కేసులను పరిశీలించాలి. సంబంధించిన అధికారులను అప్రమత్తం చేయాలి.రెండు శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని హరీశ్‌రావు సూచించారు. ఈ సమీక్షలో హెల్త్ సెక్రెటరీ రిజ్వి, డి హెచ్ శ్రీనివాస్ రావు, కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేత మహంతి, టివివిపి కమిషనర్ అజయ్ కుమార్, డీఎంఈ రమేశ్ రెడ్డి, టీఎస్ ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం జేడీ అమర్ సింగ్, ఐటీడీఏ పరిధిలోని 11 జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, రాహుల్ రాజ్, భవిష్ మిశ్రా, గౌతం, అనుదీప్, శశాంక, భారతి, కృష్ణ ఆదిత్య, ఉదయ్ కుమార్, రాహుల్ శర్మ, గోపి, ఐటీడీఏ పీవోలు గౌతమ్, వరుణ్ రెడ్డి, అంకిత్, అశోక్, జిల్లా వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

# "సంగీత బ్రహ్మ బాల మురళి"

బాల మురళి కృష్ణ ఈ పేరు వింటేనే సంగీత, సినీ వినీలాకాశం ఆనందంతో పులకరించి పోతుంది. కోయిలలు కుహు, కుహు రాగాలు వినిపిస్తాయి. గలగల పారె గోదావరి అలలు కెరటాల్లా ఎగసి పడుతుంటాయి. ఇలా ప్రకృతిని సైతం తన గాత్రంతో పరవశింపజేసిన బాల మురళి గారు ప్రఖ్యాత సంగీత గాయకులు, వయోలిన్ విద్వా%శీ%సులు, వాగ్గేయకారులు, సినీ సంగీత దర్శకులుగా వినుతికెక్కారు. అంతకు మించి పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ లాంటి జాతీయ అవార్డులని సొంతం చేసుకున్న ఈ సంగీత కళా సరస్వతి మంగళ%శీ%పల్లి బాల మురళి కృష్ణ గారు 1930 జులై 6న తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా శంకర గుప్త%శీ%లో మంగళంపల్లి పట్టాభి రామయ్య, సూర్యకాంతమ్మ పుణ్య దంపతుల ఇంట కారణజన్మునిగ జన్మి%శీ%చారు.

బాల మురళికి చిన్నప్పటినుండి సంగీతమన్నా పాటలన్నా ప్రాణం. మాములు చదువు హైస్కూల్ వరకు వచ్చి మధ్యలో ఆపేసారు. తండ్రి వీరిని మొదట రామరాజు అనే గురువు దగ్గర సంగీతంలో చేర్పించారు.ఆ తర్వాత పక్షి తీర్థానికి చెందిన సుబ్రహ్మణ్యం అయ్యర్ దగ్గర శిష్యునిగ చేరారు. మళ్ళీ పెదకళ్లేపల్లిలో సుసర్ల దక్షిణామూర్తి దగ్గర సంగీతం నేర్చుకున్నారు. వీరు 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే సంగీత కచేరీలు చేసి "బాల మేధావి' గా వినుతికెక్కారు. సంగీత సాధన చేస్తూనే 1939 నుంచే ప్రొఫెషనల్ కచేరీలు చెయ్యడం ప్రారంభించారు. చివరగా ప్రముఖ సంగీత విద్వా%శీ%సులు పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారి దగ్గర సంగీతంలోని మెలుకువలన్ని నేర్చుకొని విజయవాడలో స్థిరపడ్డారు. ఇంకా వేణువు, వయోలిన్, వీణ లాంటివి కూడా ఎంతో సునాయాస%శీ%గ నేర్చుకున్నారు. వీరు ఒకసారి సంగీత కచేరి చేస్తున్నపుడు ప్రముఖ సంగీత విధ్వంసులు ముసునూరి సత్యనారాయణ గారు వీరి కచేరికి ముగ్దుడై అతని పేరు మురళి కృష్ణకి ముందు 'బాల' అని చేర్చి బాల మురళికృష్ణ అని చేర్చారు ఆయన. వీరు చిన్నతనంలోనే తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. మద్రాసు, విజయవాడ రేడియో స్టేషన్ల ప్రార%శీ%భోత్సవ సభలో బాల మురళినే కచేరి చేశారు. అలాగే కొద్దిరోజులు రేడియో స్టేషన్లో మ్యూజిక్ సూపర్వైజరుగా చేశారు. ఈ బహుముఖ ప్రజ్ఞాశాలి సంగీతంలో అన్ని విభాగాల్లో విస్తారమైన పండిత్య%శీ%, మంత్రముగ్దుల్ని చెసే అద్భుతమైన గాత్రం, పాటల కంపోజింగ్ లో ప్రత్యేకమైన శైలి ఇవన్నీ కూడా ఆయన్ను సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చి%శీ%ది.

ఇంకా హిందుస్తాని సంగీతంలో ప్రముఖ సంగీత విధ్వా%శీ%సులతో కలిసి పని చేశారు. వీరు "జుగల్ బంధీ" తరహా కచేరీల రూపకల్పనకి ఆధ్యులు. ఈ తరహా కచేరిలు కూడ ముంబైలో చేశారు. ఈ కచేరీల ద్వారా చక్కని ప్రజాధరణ లభించడంతో పాటు ఇవి దేశ సమైక్యతను పెంపొంది%శీ%చుటకు దోహద పడ్డాయి. ఈ సంగీత బ్రహ్మ అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీల%శీ%క, మలేషియ, సింగపూర్ లాంటి ఎన్నో దేశాలలో అద్భుతమైన కచేరీలు చేశారు. ఈ సంగీత బ్రహ్మ విశిష్ట కృషికి గాను జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి సంగీత సరస్వతి పరవశించేలా.

ఈ అపర త్యాగరాజు, సంగీత సామ్రాట్ వెండి తెరపై కూడా ధ్రువతారలా ఓ మెరుపు మెరిశారు. 1957లో ధనలక్ష్మి పిక్చర్స్ వారి 'సతీసావిత్రి' సినీమా ద్వారా బాల మురళి గాయకుడిగా, సంగీత దర్శకుడిగా చిత్ర రంగానికి పరిచయమయ్యారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా ఎస్. వి. రంగారావు హిరణ్య కస్యపుడిగా నటించిన "భక్త ప్రహ్లాద" సినిమాలో నారదుడిగా నటించారు. ఈ సినిమాలో రెండు పాటలు కూడా పాడారు. అలాగే 'నర్తనశాల' సినిమాలో 'సలలిత రాగ సుధా సారం', శ్రీ రామాంజనేయ యుద్ధంలో మేలుకో శ్రీరామ, ముత్యాలముగ్గు సినిమాలో శ్రీ రామ జయ రామ, గుప్పెడు మనసు సినిమాలో "మౌనమే నీ భాష ఓ మూగ మనసా" లాంటి అద్భుతమైన పాటలను మరింత అద్భుతంగా పాడి ఆయా సినిమాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టారు. ఇంకా కన్నడ సినిమా 'మధ్వాచార్య' లో హంస గీతిలో ఆలపించిన గీతానికి, ఉత్తమ గాయకుడు సినిమా పురస్కారాలు లభించాయి. తన గాత్రంతో, నటనతో మంత్ర ముగ్దుల్ని చేసిన ఈ సంగీత సరస్వతి ముద్దుబిడ్డ మంగళం పల్లి బలమురళి కృష్ణ గారు 2016 నవంబర్ 22న స్వర్గస్తులయ్యారు వారు భౌతిక%శీ%గా మనకు దూరమైనప్పటికీ వీరి గాత్రం మాత్రం ఈ భూమ్యాకాశాలు ఉన్నంత వరకు ఈ ప్రపంచానికి వినపడుతూనే వుంటుంది.

పింగళి. భాగ్యలక్ష్మి , గుంటూరు. ఫోన్ నెంబర్. 9704725609

# ఫోకస్ పెంచింది!



**మొదటిపేజీ తరువాయి..**

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, మహబూబ్‌నగర్ క్లస్టర్ ఇంచార్జ్‌గా మహేంద్రనాథ్ పాండేలకు బాధ్యతలు అప్పగించింది. ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభ సక్సెస్ తో జోష్ మీదున్న బీజేపీ పార్టీ తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. పార్టీని బలోపేతం చేయడం కోసం జాతీయ కార్యవర్గ సమావేశాల్లో చర్చించిన కీలక నిర్ణయాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ఇందుకోసం 7 పాయింట్స్ ఫార్ములాను రూపొందించింది. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పదాధికారులకు బండి సంజయ్ వివరించారు. పదాధికారుల సమావేశానికి బండి సంజయ్ తో పాటు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే రఘునందన్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంచార్జీలు హాజరయ్యారు. పార్టీ బలోపేతం కోసం సెవెన్ పాయింట్స్ ఫార్ములా అమలు చేయాలని నిర్ణయించారు. మొదటి సారి ఓటు వేసేవారిని బీజేపీ వైపు మళ్లించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. మూడు నెలలపాటు పార్లమెంట్ ప్రవాస్‌యోజన కార్యక్రమం చేపడుతామని బీజేపీ నేతలు అన్నారు. ఇందులో భాగంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్రమంత్రులు, జాతీయ నేతలు 48గంటల పాటు పర్యటించనున్నారు. పార్లమెంట్ ప్రభారి, పార్లమెంట్ కన్వీనర్, పార్లమెంట్ ఫుల్ టైం కార్యకర్తలతో త్రిసభ్య కమిటీ వేయాలని నిర్ణయించారు. అదేవిధంగా.. అసెంబ్లీల పరిధిలో అసెంబ్లీ ప్రభారి, అసెంబ్లీ కన్వీనర్, అసెంబ్లీ ఫుల్ టైం కార్యకర్తలతో మరో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. కేందప్రభుత్వ పథకాలు, జాతీయ, రాష్ట్ర పార్టీ కార్యక్రమాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కమిటీకి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ద్రౌపతి ముర్ము రాష్ట్రపతిగా ఎన్నికైన వెంటనే గిరిజన తాండాలు, గ్రామాల్లో ఆమె చిత్ర పటాలతో ర్యాలీలు నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు రాష్ట్ర బీజేపీ నేతలు. మరోవైపు పదాధికారుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బీజేపీ స్టేట్ చీఫ్ బండిసంజయ్ మండిపడ్డారు. బీజేపీ మీటింగ్ ఉందని పోటీగా టీఆర్ఎస్ ప్లెక్సీలు, బ్యానర్లు పెట్టి చిల్లర రాజకీయం చేసిందన్నారు. రాష్ట్రపతి ఎన్నికల అభ్యర్థి ప్రచారానికి వస్తే ప్లెక్సీలు పెట్టడం బండిసంజయ్ ఏంటని ప్రశ్నించారు. కొత్త ఓటర్లపై బిజెపిగురిపెట్టింది. వారు బిజెపికి ఓటేసేలా కార్యాచరణ చేస్తున్నది. ఈ మేరకు పదాధికారుల సమావేశంలో బండిసంజయ్ చర్చించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్లెక్సీల ప్రకటనలతో బీజేపీ సభను ఆపలేకపోయాయని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. కార్యకర్తలు, అభిమానులు, జనం స్వచ్ఛంధంగా మోడీ బహిరంగ సభకు తరలి వచ్చారని అన్నారు. మంగళవారం బండి సంజయ్ అధ్యక్షతన బీజేపీ పదాధికారుల సమావేశం జరిగింది. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. సీఎం కేసీఆర్ చీప్ ట్రిక్స్‌ను ప్రజలు గమనించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు అర్వింద్, రఘునందన్‌రావు, గరికపాటి, వివేక్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పదాధికారులకు బండి సంజయ్ వివరించారు. పదాధికారుల సమావేశానికి బండి సంజయ్ తో పాటు బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంచార్జీలు హాజరయ్యారు. పార్టీ బలోపేతం కోసం సెవెన్ పాయింట్స్ ఫార్ములా అమలు చేయాలని నిర్ణయించారు. మొదటిసారి ఓటు వేసేవారిని బీజేపీ వైపు మళ్లించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. మూడు నెలల పాటు పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమం చేపడుతామన్నారు బీజేపీ నేతలు. ఇందులో భాగంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్రమంత్రులు, జాతీయ నేతలు 48గంటల పాటు పర్యటించనున్నారు. మూడు నెలల పాటు ఈ పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమం చేపడుతామన్నారు. పార్లమెంట్ ప్రభారి, పార్లమెంట్ కన్వీనర్, పార్లమెంట్ ఫుల్ టైం కార్యకర్తలతో త్రిసభ్య కమిటీ వేయాలని నిర్ణయించారు. అదేవిధంగా.. అసెంబ్లీల పరిధిలో అసెంబ్లీ ప్రభారి, అసెంబ్లీ కన్వీనర్, అసెంబ్లీ ఫుల్ టైం కార్యకర్తలతో మరో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. కేందప్రభుత్వ పథకాలు, జాతీయ, రాష్ట్ర పార్టీ కార్యక్రమాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కమిటీకి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ద్రౌపతి ముర్ము రాష్ట్రపతిగా ఎన్నికైన వెంటనే గిరిజన తాండాలు, గ్రామాల్లో ఆమె చిత్ర పటాలతో ర్యాలీలు నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# జలకళ సంతరించుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు

**మేడిగడ్డ బ్యారేజి 24 గేట్లు ఎత్తి నీటి విడుదల**
**రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు**

జయశంకర్‌భూపాలపల్లి,జూలై5(ప్రజామంటలు): జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. మేడిగడ్డ బ్యారేజి 24 గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు.. పరవళ్లు తొక్కుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి బ్యారేజీలకు వరద తాకిడి పెరిగింది. మేడిగడ్డ బ్యారేజీలో 24 గేట్లు ఎత్తి... నీటిని భారీగా దిగువకు పంపిస్తున్నారు.మేడిగడ్డ బ్యారేజీకి 60వేల530 క్యూసెక్కుల ప్రవాహం రాగా... 24 గేట్లు తెరిచి 62వేల 940 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మేడిగడ్డలో 9.8 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు... పరవళ్లు తొక్కుతున్నాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తు న్నాయి. పలు జిల్లాల్లో రహదారులపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలోనే నేడూ, రేపూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్‌పై సోమవారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడి.. నైరుతి దిశకు తిరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళ, బుధవారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 13.2 సెంటీమీటర్లు, పాతరాజంపేట(కామారెడ్డి)లో 12.8, పొచ్చెర (ఆదిలాబాద్)లో 10.4. నెన్నెల(మంచిర్యాల)లో 9.7, సోనాల(ఆదిలాబాద్)లో 9.4, జైనూర్(ఆసిఫాబాద్)లో 9.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంతో పాటు సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు అధికంగా కురిశాయి. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 686 అడుగులకు చేరింది.

# అనుమతి లేకుండా ఏపీ కొత్త ప్రాజెక్టులు

**మొదటిపేజీ తరువాయి..**

దిగువన రెండు ఆనకట్టల నిర్మాణానికి ప్రతిపాదనలపై అభ్యంతరం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం అపెక్స్ కౌన్సిల్, కృష్ణాబోర్డు అనుమతి లేకుండా కొత్త ప్రాజెక్టులు చేపట్టడానికి వీల్లేదని లేఖలో పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజీ దిగువన రెండు ఆనకట్టల నిర్మాణాలు చేపట్టడం సరికాదని అభ్యంతరం తెలిపారు. దీన్ని నిలువరించాలని కేఆర్ఎంబీని కోరారు. కృష్ణా జలాలపై ఆధారపడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంప్ స్టోరేజీ స్కీమ్‌లను చేపడుతోందన్నారు. తెలంగాణ పరిధిలోని కృష్ణా బేసిన్‌లో తాగునీటి కొరత ఉన్న నేపథ్యంలో జాతీయ జలవిధానం ప్రకారం మొదట తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తాగునీటికోసం కాకుండా కృష్ణా బేసిన్ వెలుపలకు పంప్ స్టోరేజ్ కోసం విద్యుత్ ఉత్పత్తి లేదా ఇతర అవసరాలకోసం నీటిని తరలించడం సరికాదన్నారు. కేంద్ర జలసంఘం, కృష్ణా బోర్డు అనుమతిలేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న అన్ని పంప్డ్ స్టోరేజీ స్కీమ్‌లను మరోమారు పరిశీలించాలని కేఆర్ఎంబీని తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ కోరారు.

# కాకతీయ వైభవం చాటుతాం

**మొదటిపేజీ తరువాయి..**

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ పునర్ నిర్మాణంలో సాంస్కృతిక పునరుజ్జీవనం అనే అంశం ప్రధానమైనదని తెలిపారు. ఇదే నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కాకతీయ పాలనా విధానం ప్రేరణతో ఆనాటి కాకతీయుల గొలుసు కట్టు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారని తెలిపారు. కాకతీయులు ప్రజల కోసం ఎన్నో గొప్ప గొప్ప పనులు చేపట్టారని, వాటిని పరిరక్షించుకోవడం మన బాధ్యతని అన్నారు. కాకతీయ పాలనా వైభవం, చారిత్రిక విశిష్టత తెలిపేలా కాకతీయ వైభవ సప్తాహంను అత్యంత ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు.

కాకతీయ వేడుకలకు అవసరమైన ఆర్థిక వనరులను ప్రభుత్వం సమాకురుస్తుందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. పర్యాటక , సాంస్కృతిక శాఖ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి అవసరమైన పనులు ఆయా శాఖల పరిధిలో చేపడతామన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ భాగస్వామి చేస్తూ కార్యక్రమాలను రూపొందించాలని అన్నారు. వరంగల్ నగరం లోని ప్రధాన కూడళ్లను మొత్తం విద్యుత్ దీపాలంకరణ చేయాలనీ, నిపుణుల చేత కాకతీయ గొలుసు కట్టు చెరువుల నిర్మాణంపై ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేయాలని కేటీఆర్ సూచించారు. వందేళ్లకు ఒకసారి ఇలాంటి సందర్భం వస్తుందని కాబట్టి కాకతీయ చరిత్రను భావితరాలకు అందించేలా భారీ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కళాకారులను, కవులను కూడా భాగస్వామ్యం చేయాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రముఖ కవులు కళాకారులను ఈ సందర్భంగా సన్మానించే విధంగా కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కాకతీయ వైభవ సప్తాహం సందర్భంగా ప్రత్యేక పోస్టల్ స్టాంపు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకలకు విస్తృత ప్రచారం కల్పించేలా వరంగల్ నగరం అంతటా హోర్డింగ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. డిజిటల్ మీడియాను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని అన్నారు. కాకతీయ శిల్పకళా వైభవాన్ని తెలిపేలా కాఫీ టేబుల్ పుస్తకాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక సమస్య

**అత్యవసరంగా కరాచీలో ల్యాండ్**

న్యూఢిల్లీ,జూలై5(ప్రజామంటలు): ఢిల్లీ నుంచి దుబాయ్ వెళ్తున్న స్పైస్‌జెట్ విమానాన్ని సాంకేతిక సమస్యతో కరాచీ విమానాశ్రయంలో దించారు. ఇండికేటర్ లైట్‌లో సమస్యలు తలెత్తడంతో ఆ విమానాన్ని కరాచీకి దారి మళ్లించారు. ప్రయాణికులు అందరూ సురక్షితంగా ఉన్నట్లు స్పైస్‌జెట్ ప్రతినిధి తెలిపారు. ఎటువంటి ఎమర్జెన్సీ ప్రకటించలేదని ఆ సంస్థ తెలిపింది. ప్రయాణికులను తీసుకువెళ్లేందుకు కరాచీకి మరో విమానాన్ని పంపారు.విమానం రెక్కల భాగంలో ఉన్న ఇంధన ట్యాంక్ నుంచి లీకేజీ జరిగినట్లు అనుమానిస్తున్నారు. అనూహ్య రీతిలో ఫ్యూయల్ ట్యాంక్ ఖాళీ అవుతున్నట్లు గుర్తించామని డీజీసీఏ అధికారులు తెలిపారు. చాలా వేగంగా ఇంధనం తగ్గిన సంకేతాలు కాక్‌పిట్‌లో ఉన్న ఫ్యూయల్ డిస్‌ప్లేలో కనిపించినట్లు వెల్లడించారు.




దీని వల్లే విమానాన్ని కరాచీలో ముందు జాగ్రత్తగా ల్యాండ్ చేసినట్లు తెలిపారు. విమానంలో 150 మంది ప్రయాణికులు ఉన్నారు.

## హైదరాబాద్ మహా నగరానికి ఇతర రాష్ట్రాల పాలు అవసరమా...?

**- మనమే తెలంగాణ రాష్ట్రంలో పాలను ఉత్పత్తి చేసుకోలేమా...?**
**-రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**

కరీంనగర్ జులై 05 (ప్రజా మంటలు) : హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో సహా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రోజు లక్షలాది లీటర్ల పాలు అవసరం ఉంటుందని, రైతులు వ్యవసాయంతో పాటు పాల ఉత్పత్తిపై దృష్టిని సారించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్





బోయినపల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. కరీంనగర్ డైరీ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరి సుందరగిరి గ్రామంలో, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామంలో, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం అంతక పేట గ్రామంలో ఒక్కొక్క గ్రామంలో పది వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మిల్క్ కూలింగ్ యూనిట్లను వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు లక్షలాది లీటర్ల పాల వినియోగం జరుగుతుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోని రైతులు, ఇతర ఔత్సాహిక వ్యక్తులు పాల ఉత్పత్తిపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంట్లో పాడి గేదెలను ఏర్పాటు చేసుకొని పాల ఉత్పత్తిని సాధించాలని ఆయన అన్నారు. ఉత్పత్తి చేసిన పాలను కొనుగోలు చేసేందుకు కరీంనగర్ డైరీ సంస్థ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ పాలు, కర్ణాటకకు చెందిన నంది పాలు, తమిళనాడుకు చెందిన ఆరోగ్య పాలు, చిత్తూరుకు చెందిన హెరిటేజ్ పాలు సరఫరా అవుతోందని , ఈ పాలు అవసరమా..?, మనమే తెలంగాణ రాష్ట్రంలో పాలను ఉత్పత్తి చేసుకోలేమా..? అని వినోద్ కుమార్ అన్నారు. పాల ఉత్పత్తితో అదనంగా లాభాలను అర్జించవచ్చని ఆయన అన్నారు. ప్రతినిత్యం ప్రతి ఇంట్లో అనేక రకాల ఖర్చులు పెరుగుతున్నాయని, పాల ఉత్పత్తి ద్వారా ఆ ఖర్చుల భారాన్ని అధిగమించవచ్చని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ కరీంనగర్ డైరీ సంస్థ చైర్మన్ రాజేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఎన్ఐఏ అధికారుల సోదాలు

**మొదటిపేజీ తరువాయి..**

ఉదయ్ పూర్ హత్య కేసుకు సంబంధించిన నిందితునిగా గుర్తించారు టైలర్ కన్నయ్య సాహు హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు.దీంతో హైదరాబాద్ లోని పాతబస్తీలో ఉన్న సదరు వ్యక్తిని ఎన్ఐఏ అధికారులు అదుపులోనికి తీసుకున్నట్లు సమాచారం. దీంతో మరోసారి భాగ్య నగరం ఉలిక్కిపడింది. ఇప్పటికే అనేక మంది నాయకులు, పాతబస్తీ లో అనేక మంది సంఘ వ్యతిరేక కార్యకలాపాలుచేసేవారికి అడ్డగా మారిందని, అనేక మంది రాజకీయ నాయకులు తరచుగా వ్యాఖ్యలు చేస్తుంటారు. ఈ క్రమంలో.. ఇప్పుడు టైలర్ హత్య కేసులో, ఎన్ఐఏ ఒక వ్యక్తిని



అదుపులోనికి తీసుకొవడంతో పాతబస్తీ మరోసారి వార్తలలో నిలిచింది. ఇదిలా ఉండగా నుపూర్ శర్మ వ్యాఖ్యలను సోషల్ మీడియా వేదికగా సపోర్ట్ చేసిన కారణంగా.. రియాజ్ అఖ్రీ, గోస్ మహ్మద్ అనే ముస్లింయువకులు.. టైలర్ ను అతి దుకాణంలో ప్రవేశించి అతిదారుణంగా హత్యచేసిన విషయం తెలిసిందే. కాగా, దీనిపై దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడింది. వెంటనే రంగంలోనికి కేంద్ర దర్యాప్తు సంస్థలు దిగాయి. 24 గంటలు గడవక ముందే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిని అదుపులోనికి తీసుకుని జైలుకు తరలించారు. అయితే, రియాజ్ అఖ్తరీ, గోస్ మహ్మద్ లను విచారణలో భాగంగా జైపూర్ లోని కోర్టుకు తరలించారు.

కోర్టులో విచారణ సందర్భంగా కోర్టు వెలుపల ప్రజలు పెద్ద ఎత్తున గుమిగూడారు. నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కోర్టు విచారణ అనంతరంల నిందితులు బైటకు వచ్చేటప్పుడు అక్కడే ఉన్న ప్రజలు, లాయర్లు.. వీరిపై దాడులకు తెగబడ్డారు. ఒకనోక సందర్భంలో.. నిందితుల్లో ఇద్దరిని పట్టుకుని పక్కకు లాగి దాడికి యత్నించారు. దీంతో పోలీసులు అతి కష్టం మీద వీరిని భద్రత మధ్య ప్రత్యేక వాహనంలో జైలుకు తరలించారు.

## పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ ముట్టడికి యత్నం

ఎస్.టి.యూ. నాయకుల అరెస్ట్




**జగిత్యాల / హైదరాబాద్ జూలై 05(ప్రజామంటలు):** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి వెంటనే ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టాలని ఎస్. టీ.యు. జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్ డిమాండ్ చేశారు. లేదంటే ఇంకా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారన్నారు. ఉపాధ్యాయ సంయుక్త కార్యాచరణ సమితి జాక్టో అధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ ముట్టడికి బయలు దేరిన ఉపాధ్యాయులను అన్యాయంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అన్నారు. కనీసం గత ఏడు ఏండ్లుగా పదోన్నతులు లేక పర్యవేక్షణ పోస్టులు భర్తీ కాక పాఠశాల విద్యాశాఖ నిర్వీర్యం అవుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. స్వయంగా సి.యం. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలి, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు వెంటనే సరఫరా చేయాలని, బదిలీలు , పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిర్బంధాలను ఎదుర్కొని డి.ఎస్.ఈ. కార్యాలయ ముట్టడికి యత్నించి అరెస్ట్ అయిన వారిలో నాయకులు జాక్టో జగిత్యాల జిల్లా చైర్మన్ బైరం హరికిరణ్, ఎస్.టి.యూ. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్య, రాష్ట్ర కార్యదర్శి కచ్చు రాజన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, తదితర జాక్టో నాయకులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌ల మౌలిక సదుపాయాలను పరిశీలించిన తహసిల్దార్ మహేశ్వర్



**ఇబ్రహీంపట్నం జూలై 05 (ప్రజామంటలు):** తిమ్మాపూర్ మరియు ఇబ్రహీంపట్నం గ్రామాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద గల మౌలిక సదుపాయాలను తహసీల్దార్ మాహేశ్వర్ పరిశీలించారు. అక్కడ ఇంకా ఏమైనా మౌలిక వసతులు అవసరం ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, ఆర్ఐ భూమేశ్, ఇబ్రహీంపట్నం పంచాయతీ కార్యదర్శి నారాయణ, నేమురి సత్యనారాయణ, విఆర్ఓ రవి, విఆర్ఏ లు నర్సయ్య, సతీష్ మరియు కాలనీ వాసులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలి

**జగిత్యాల జులై 05 (ప్రజామంటలు):** ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్ లు వెంటనే విద్యార్థులకు ఇప్పించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.



మంగళవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఏబీవీపీ నాయకులు పాఠశాలలను మూసి వేయించారు. ఈ సందర్భంగా ఏబివిపి జిల్లా కన్వీనర్ రాపాక సాయి కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల ఫీజు నియంత్రించడానికి ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలను మూసి వేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల ప్రభుత్వ పాఠశాలల లాగా మారుమూల పాఠశాలల్లో సైతం మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మన ఊరు మనబడి పేరిట కొన్ని పాఠశాలలను మాత్రమే అభివృద్ధి పరచారని ప్రభుత్వ పాఠశాలలను చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వము ఫీజుల నియంత్రణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత న్యాయస్థానానికి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన ఇర్రి రవీందర్ రెడ్డి కి సన్మానం

**జనగామ జూన్ 05 (ప్రజామంటలు):** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఇటీవల జనగామ జిల్లా, నర్మెట్ట మండలం అమ్మాపురం గ్రామవాసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైకోర్టు ప్రాంగణంలో కలిసి సన్మానం చేశారు. ఇంత చిన్న వయసులోనే ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన మిత్రుడు రవీందర్ రెడ్డిని మారుమూల పల్లె నుండి ఇంత ఉన్నత స్థానానికి ఎదగడం గర్వకారణం అని అభినందించారు. ఉన్నత న్యాయస్థానం



ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... తమకు ఈ అవకాశం కల్పించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికై తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు ఏడిటర్ బి. అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు భూస రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పింగిలి వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శి నేతల సంపత్ యాదవ్ పాల్గొన్నారు.

### కరీంనగర్ నగరంలో భూ కబ్జాలను అరికట్టి

## అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలి

**కరీంనగర్ జూలై 05 (ప్రజామంటలు):** కరీంనగర్ నగరంలో అనేక ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని వాటిని అరికట్టి నగరంలో నివసిస్తున్న అర్హులైన నిరు పేదలకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు కట్టించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పొనగంటి కేదారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ కరీంనగర్ నగర 10 వ మహాసభ ఘనంగా పైడిపెల్లి రాజు అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన కేదారి మాట్లాడుతూ కరీంనగర్ నగరం ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాంతమని అలాంటి నగరంలో నివసించే పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిలువ నీడలేకుండా ఉండడం దారుణమని ఈ మధ్య కాలంలో నగరంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలలో కూడా భూముల ధరలు విపరీతంగా పెరగడంతో భూ కబ్జాలు ఎక్కువవుతున్నాయని, అధికార పార్టీ నేతలు వారి అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నారని వాటిని కాపాడాల్సిన ప్రభుత్వాలు చూసి చూడనట్లు వ్యవహరించడం సరైంది కాదని, నగరంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో లెక్కలు తీసి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించాలని, పట్టాలు ఇచ్చి ఇండ్లు నిర్మించుకువడానికి ప్రభుత్వం సహకరించాలని లేని పక్షంలో సీపీఐ పెద్ద ఎత్తునపోరాటాలు నిర్వహిస్తోందని కేదారి పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ పేరుతో నగరంలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడమే తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్నట్లుగా ఉందని స్వయంగా మంత్రి గంగుల కమలాకర్ అభివృద్ధి పనులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాడంటే ఏవిధంగా అభివృద్ధి కుంటుపడుతుందో నగర ప్రజలు అర్థం చేసుకోవాలని, నగరంలో ఎక్కడికి వెళ్లినా రోడ్లన్నీ గుంతలమయం అవుతున్నాయని, డ్రైనేజీ లు లేక ఎక్కడి నీరు అక్కడే ఉంటుందని చిన్న వర్షం పడినా ప్రజలు ఇబ్బందులకు గురికాక తప్పడం లేదని స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయాలని కేదారి డిమాండ్ చేశారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వడం లేదని, పెన్షన్లకు దరఖాస్తు చేసుకుంటే వాటికి మోక్షమే లేదని,నగర ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయలేదని, ఎప్పటికైనా మంత్రి చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించక తప్పదని కేదారి హెచ్చరించారు. కార్యదర్శి



నివేదిక, కార్యక్రమాల రిపోర్ట్,నగరంలో పార్టీ నిర్మాణంపై నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి నివేదిక ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల రాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, సీపీఐ కరీంనగర్ రూరల్ మండల కార్యదర్శి పిల్లి కొమురయ్య, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కిన్నెర మల్లవ్వ, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కాం్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కసిబోజుల సంతోష్ చారి, బ్రమాండ్లపెల్లి యుగేందర్, బోనగిరి మహేందర్, కూన రవీందర్, నలువాల సదానందం, బీర్ల పద్మ, చెంచల మురళి, మచ్చ రమేష్, కొట్టె అంజలి, మాడిశెట్టి అరవింద్, గామినేని సత్యం, బాలయ్య పాల్గొన్నారు.

### మంత్రి గంగుల కమలాకర్

## బిజెపి పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడిన మాటలు హాస్యాస్పదం**

**మానకొండూర్ జులై 05 (ప్రజామంటలు):** మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... నిన్న మంత్రి గంగుల కమలాకర్ బిజెపి రైతుల వ్యతిరేక పార్టీ అని, బీసీల వ్యతిరేక పార్టీ అని అనడం సిగ్గుచేటు, భాజపా నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం రైతులకు ఫసల్ బీమా యోజన ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకుంటున్నామని, రైతులపై భారం పడకుండా ఎరువులపై సబ్సిడీని పెంచిన ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం, యూరియా కొరత లేకుండా రైతులకు అందిస్తుందని, కిసాన్ సన్మానిది యోజన కింద రైతులకు సకాలంలో పంట పెట్టుబడి రుణాన్ని అందిస్తున్నామని రైతు సంక్షేమమే బిజెపి ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. బీసీ మంత్రి అయి ఉండి బీసీలకు గంగుల కమలాకర్ ఏం చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ బిసి అని, జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బీసీ బిడ్డ బండి సంజయ్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఏ విధంగా బీసీలకు బిజెపి వ్యతిరేకమో తెలపాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ టిఆర్ఎస్ ను ఎదుర్కోవడానికి బిజెపి జాతీయ నాయకత్వం అంతా తెలంగాణకు వచ్చిందని అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.. జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగేటప్పుడు జాతీయ పదాధికారులు, ముఖ్యమంత్రులు బిజెపి జాతీయ ముఖ్య నాయకులందరూ పాల్గొంటారని బిజెపి టిఆర్ఎస్ ను ఎదుర్కోవడానికి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఒక్కరే చాలని తుక్కుగూడ సభలో కేంద్ర హోంశాఖ మంత్రులు అమిత్ షా ఆనాడే చెప్పారని అన్నారు. వెంటనే మంత్రి గంగుల కమలాకర్ రసమయి బాలకిషన్ వాళ్లు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం ఇన్చార్జి



గడ్డం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, నియోజవర్గ నాయకులు మాజీ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, మానకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, గన్నేరువరం మండల అధ్యక్షులు నగునూరి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, అంబటి తిరుపతి రాజు, అప్పాని తిరుపతి, రావుల శంకరాచారి, మవురపు సంపత్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణాచారి, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మరవెల్లి మల్లయ్య, మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మాదాసు రమేష్, సీనియర్ నాయకులు ఎండి షకిల్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషాబోయిన ప్రదీప్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మర్రి, అంజి కార్యదర్శి మడ్డి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో పాలను మనమే ఉత్పత్తి చేసుకోలేమా...?

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**

**చిగురుమామిడి జులై 05 (ప్రజామంటలు):** హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో సహా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రోజు లక్షలాది లీటర్ల పాలు అవసరం ఉంటుందని, రైతులు వ్యవసాయంతో పాటు పాల ఉత్పత్తిపై దృష్టిని సారించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ డైరీ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరి సుందరగిరి గ్రామంలో, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామంలో, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామంలో ఒక్కొక్క గ్రామంలో పది వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మిల్క్ కూలింగ్ యూనిట్లను వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు లక్షలాది లీటర్ల పాల వినియోగం జరుగుతుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోని రైతులు, ఇతర ఔత్సాహిక వ్యక్తులు పాల ఉత్పత్తిపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంట్లో పాడి గేదెలను ఏర్పాటు చేసుకొని పాల ఉత్పత్తిని సాధించాలని ఆయన అన్నారు. ఉత్పత్తి చేసిన పాలను కొనుగోలు చేసేందుకు కరీంనగర్ డైరీ సంస్థ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ పాలు, కర్ణాటకకు చెందిన నంది పాలు, తమిళనాడుకు చెందిన ఆరోగ్య పాలు, చిత్తూరుకు చెందిన హెరిటేజ్ పాలు సరఫరా అవుతోందని, ఈ పాలు అవసరమా..? మనమే తెలంగాణ





రాష్ట్రంలో పాలను ఉత్పత్తి చేసుకోలేమా..? అని వినోద్ కుమార్ అన్నారు. పాల ఉత్పత్తితో అదనంగా లాభాలను అర్జించవచ్చని ఆయన అన్నారు. ప్రతినిత్యం ప్రతి ఇంట్లో అనేక రకాల ఖర్చులు పెరుగుతున్నాయని, పాల ఉత్పత్తి ద్వారా ఖర్చుల భారాన్ని అధిగమించవచ్చని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. హుస్నాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్, డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి డైరీ రూట్ మేనేజర్ చింతపుల నాగయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**ఈనెల 12న జనగామ పార్టీ కార్యాలయం గొబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి జనగామ జిల్లా మహాసభ జరుగుతుందని, బీసీ కులాల సభ్యులు నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ మంగళంపల్లి జనార్దన్**



## అలయన్స్ క్లబ్, హుస్నాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ ల పంపిణీ

**చిగురుమామిడి జూలై 05 (ప్రజామంటలు):** మండలంలోని ప్రాథమిక పాఠశాల బొమ్మనపల్లిలో అలయన్స్ క్లబ్ హుస్నాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి అలయన్స్ క్లబ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137 బి గవర్నర్ మోర అంజయ్య మరియు హుస్నాబాద్ అలయన్స్ క్లబ్ మరియు హుస్నాబాద్ డైమండ్స్ నుండి జిల్లా కోశాధికారి దూడం నాగభూషణం




రావడం జరిగింది 85 మంది విద్యార్థులకు 500 నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కు నోట్ బుక్ ఇచ్చి చేయూతను అందిస్తున్న అలయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది అలయన్స్ క్లబ్, కరీంనగర్ జిల్లా గవర్నర్ మోర అంజయ్య మాట్లాడుతూ.... మా క్లబ్ ద్వారా చాలా రంగాల్లో సేవా కార్యక్రమాల్లో నిర్వహిస్తున్నామని బొమ్మనపల్లి పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్కులు ఇవ్వడం మాకు అత్యంత సంతృప్తినిచ్చిందని పేద విద్యార్థులు ఉన్న ప్రభుత్వ పాఠశాలను మరిన్ని గుర్తించి వారికి అవసరమైన వసతులను కల్పించడంలో మా క్లబ్బు ఎప్పుడు వెన్నంటి ఉంటుందని తెలిపారు. హుస్నాబాద్ నుండి జిల్లా కోశాధికారి దూడం నాగభూషణం మాట్లాడుతూ.... మా వంతుగా ఈ పిల్లలకు నోట్ బుక్స్ ఇవ్వడం ఆనందంగా ఉందని మా చారిటీ క్లబ్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి గారు బొమ్మనపల్లి పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు సరోజ మరియు షబానా అజ్మీ, ఉపాధ్యాయులు తిరుపతి, సిఆర్పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 21వ రోజుకు చేరిన, గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభించాలని దీక్ష

**చిగురుమామిడి జూలై 05 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలో గౌరవెల్లి ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని ఆ గోదావరి నీళ్లను చిగురుమామిడి



మండలం అన్ని గ్రామాల్లోకి పంపాలని మంగళవారంకు 21వ రోజుకు చేరింది. 21వ రోజు దీక్షలో టిఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి పన్యాల భూపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మక్బూల్ పాషా, మండల కో ఆప్షన్ హనుమల సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు, రామంచ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, గునుకులపల్లి అధ్యక్షుడు మల్లేశం, పార్టీ నాయకులు మహంకాళి కొమరయ్య, అందే పరశురాములు, మాధవరెడ్డి కృష్ణారెడ్డి, ఎడెల్లి రాజయ్య, ఎడెల్లి కనకయ్య, దురిశెట్టి రమేష్ చారి, బోయిని సతీష్, కాషపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఢిల్లీ 'లా' విద్యార్థుల స్టడీ టూర్

**భీమదేవరపల్లి జూన్ 05 (ప్రజామంటలు):** తెలంగాణలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు మరియు స్కీములను ఢిల్లీ లోని గ్రేటర్ నోయిడా బెన్నెట్ యూనివర్సిటీ 'లా' విద్యార్థులు మంగళవారం పర్యటించారు. మండలంలోని




రత్నగిరి లో నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణం, రైతువేదిక, నర్సరీ, పల్లె పకృతి వనం, ఈజీఏస్ వర్క్ సైట్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపల చెరువు స్కీమ్స్ పై అధ్యయనం చేశారు. వారితో ఎంపిడిఒ లంకపల్లి భాస్కర్, ఎంపిఒ నాగరాజు, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## వెజ్ అండ్ నాన్ వెజ్ నూతన మార్కెట్ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**మెట్ పల్లి జులై 05 (ప్రజామంటలు):** వెల్లుల్ల రోడ్డు ఖాదీ స్థలంలో నిర్మాణం అవుతున్న సమగ్రత వెజ్ అండ్ నాన్ వెజ్ నూతన మార్కెట్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ అకస్మాత్తుగా పర్యటించి పనులను తనిఖీ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వారంలో రెండుసార్లు జరుగుతున్న పనులు తనకు నివేదిక పంపాలని అలాగే వారంలో రెండుసార్లు పనులు పర్యవేక్షిస్తారని వచ్చినప్పుడు పనులు ఇప్పటికీ అప్పటికి తేడా కనబడాలని శరవేగంగా పనులు మొదలు చేయాలని లేబర్ సంఖ్య పెంచాలని త్వర త్వరగా పనుల్లో నిర్మాణం జరగాలని ఏ విధమైన నాణ్యత లోపించకుండా ఇంజనీర్ అధికారులు పర్యవేక్షించాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, శేఖర్, మున్సిపల్ ఏఈ అరుణ్ కుమార్, ఇంజనీర్ సెక్షన్ ఇన్చార్జిలు, బుర్రోళ్ళ శేఖర్, మహేష్ గంగాధర్ అధికారులు పాల్గొన్నారు.

## జనగామలో ఎబివిపి పాఠశాలల బంద్ సక్సెస్

**జనగామ జూలై 05 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించాలని, మౌలిక




వసతులు కల్పించాలని, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ జనగామ జిల్లాలో విజయవంతమైందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మీద పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని, కేసీఆర్ ప్రభుత్వంకి మద్యం అమ్మకాల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల చదువుల మీద లేదని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్ , యూనిఫాం అమ్ముతూ విద్యాశాఖ నామ్స్ తుంగలో తొక్కుతున్న విద్యాశాఖ పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం మొద్దు నిద్ర విడిచి వాస్తవ పరిస్థితులను చూసి తక్షణమే స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసి, ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజు దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి హృతిక్, మనోజ్, నితిన్, అరుణ్ వంశీ, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పోస్టర్ ఆవిష్కరణ

**హుజూరాబాద్ జూలై 05 (ప్రజామంటలు):** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 7 న హైదరాబాద్ లో



జరుగనున్న మహాధర్నా యూఎస్‌పిసి పోస్టర్ ను హుజూరాబాద్ లోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళవారం టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న అపసవ్య ధోరణిని, సమస్యల తీవ్రత వలన, ఉపాధ్యాయులు మానసిక క్షోభకు గురి అవుతున్నారన్నారు. ఇట్టి సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులందరు మహాధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిపిటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు జక్కు కృష్ణమూర్తి గౌడ్, సంపత్ కుమార్, నాయకులు సత్యప్రసాద్, జగదీశ్వర్ రావు, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణరావు, సత్యనారాయణ చారి, రవీందర్, ముస్తాక్, జయప్రద, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణీ



**ధర్మపురి జులై 05 (ప్రజామంటలు):** ధర్మపురిలో హరిజన కాలనీ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సూచన మేరకు, అమెరికాలో ఉంటున్న ధర్మపురికి చెందిన ఆసం జగదీష్ సాయంతో 45 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు పేదవారు కావడంతో తమ పాఠశాలకు వీలైతే ఏదైనా సాయం చేయాలని ఉపాధ్యాయులు జగదీష్ దృష్టికి తీసుకొచ్చారు. దాంతో జగదీష్ స్పందించి బ్యాగులు పంపిణీ చేశారు. కాంప్లెక్స్ హెచ్ఎం చెరుకు రాజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్, ఉపాధ్యాయులు ఇండారపు రమాదేవి, బండి మహేష్, టిఆర్ఎస్ నాయకుడు సంగి శేఖర్ పాల్గొన్నారు.

## నాగాలాండ్ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం మిషన్ భగీరథ ప్లాంటు సందర్శన



డా. మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఏడు రోజుల శిక్షణలో భాగంగా ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు హరి ప్రీత్ సింగ్ ఐఏఎస్ (స్పెషల్ చీఫ్ సెక్రెటరీ టు తెలంగాణ గవర్నమెంట్) కోమటిబండ లోని మిషన్ భగీరథ ప్లాంటు సందర్శి%శీ%చారు. ఈ కార్యక్రమంలో 17 మంది శిక్షణ అధికారులు, కోర్సు డైరెక్టర్ డా. రావులపాటి మాధవి మరియు కోర్సు కో ఆర్డినేటర్ డా. శ్రీనివాస్ పాల్గొన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, పథకం తీరు, ఉద్దేశం, నీటి స్వచ్ఛత, అమలు చేయు విధానం గురించి చీఫ్ ఇంజనీర్ విజయ్ ప్రకాశ్, ఎక్జిక్యూటి ఇంజనీర్ రాజయ్య, డిప్యూటీ ఎక్జిక్యూటు ఇంజనీర్ నాగార్జున రావు, అసిస్టెంట్ ఎక్జిక్యూట్ ఇంజనీర్ లు వివరించారు. మిషన్ భగీరథ పథకాన్ని బృంద సభ్యులు కొనియాడారు.



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర - చేరికల సమన్వయ కమిటీ కన్వీనర్గా నియమితులైన మాజీ మంత్రి, హుజురాబాద్ శాసనసభ్యులు, బీజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ కు హార్థిక శుభాకాంక్షలు తెలిపిన జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి

## జనగామ జిల్లాలో జూలై మాసమంతా ఆపరేషన్ ముస్కాన్ -8

**జనగామ జూలై 05 (ప్రజామంటలు):** జూలై 1 నుండి 31 వరకు నిర్వహించబోయే ఆపరేషన్ ముస్కాన్ -8 కార్యక్రమంలో అధికారులంతా చురుకుగా పాల్గొని బాల కార్మికులను, భిక్షాటన, తప్పిపోయిన, ఆపదలో ఉన్న పిల్లలను గుర్తించి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య అన్నారు. మంగళవారం జనగామ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఆపరేషన్ ముస్కాన్ %--% 8 నిర్వాహక సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ రెస్క్యూ చేయబడిన బాలలను సిడబ్ల్యుసి ఆదేశానుసారం, వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చి విద్యా వసతి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలల్లో డ్రాఫ్ అవుట్ పిల్లలను గుర్తించాలన్నారు. జనగామ రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, మున్సిపాలిటీ ఏరియా, ఇటుక బట్టీలు , ఇండస్ట్రియల్ ఎరియాలోని ప్రత్యేకమైన ప్రదేశాలను గుర్తించి జిల్లాలో బాల కార్మికులు, భిక్షాటన చేసే పిల్లలను గుర్తించి, వారి చిదిమేసిన బాల్యం లో చిరునవ్వులు పూయించాలని, ఇదే ఆపరేషన్ ముస్కాన్ ప్రాధాన్యత అని తెలిపారు. ఎవరైనా 18 సం. లోపు పిల్లలని పనిలో పెట్టుకుంటే, ఆ యజమానులు బాల కార్మిక నిరోధక చట్టం ప్రకారం, శిక్షార్హులు అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి మాట్లాడుతూ.... జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులకు ఆపరేషన్ ముస్కాన్ జులై మాసం అంతా నిర్వహించబోతున్నామని,బాలకార్మికులు, బాల్యవివాహాలు, భిక్షాటన, తప్పిపోయిన బాలలు, ఆపదలో ఉన్న బాలలను గుర్తించి వారికి రక్షణ కల్పించేందుకు గాను అధికారులంతా సమన్వయంతో కలిసి బాలల రక్షణకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా ఉన్న పిల్లల డేటాను దర్పణ్ యాప్ లో నమోదు చేయడం ద్వారా




తప్పిపోయిన బాలలను వారి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. తదుపరి బాలల సంక్షేమ సమితి చైర్మన్ కె. ఉప్పలయ్య మాట్లాడుతూ రెస్క్యూ చేయబడిన ప్రతి పిల్లవాడిని బాలల సంక్షేమ సమితి ముందు హాజరుపరిచినట్లైతే వారి రక్షణ నిమిత్తం తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థలు, అన్నీ శాఖల అధికారులు సహకరించిన యెడల బాల కార్మికులు లేని బాలల స్నేహ పూర్వక జిల్లాగా తీర్చిదిద్దుదామని అన్నారు. డిసిపి సీతారాం మాట్లాడుతూ.... ప్రతి పాఠశాలల్లో డ్రాఫ్ అవుట్ పిల్లలను, బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు.పోలీసు సహకారంతో, సేవ దృక్పథం తో నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లలకు సేవ చేసే మంచి అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి సభ్యులు శ్రీమతి కవిత, శ్రీలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్. రవికాంత్, జిల్లా విద్య శాఖ అధికారి రాము, జిల్లా కార్మిక శాఖ అధికారి కుమార స్వామి , ఆపరేషన్ ముస్కాన్ టీం ఎస్ఐ లు సృజన్ కుమార్, రమేష్, శ్రావణ్ కుమార్, జిల్లా వైద్య అధికారి మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే ఒక్కడ్ని, కురుమల భవిష్యత్తు బాటలకు 150 కోట్ల ఆస్తి చేకూర్చి బెట్టినానన్న యెగ్గె మల్లేశం


**హైదరాబాద్ జూలై 05 (ప్రజామంటలు):** రాష్ట్ర చట్టసభల్లో నేను ఒకే ఒక్కడ్ని, మన కురుమల సమస్యలపై పోరాడిన, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సానుకూలంగా సమస్యలు పరిష్కరించారు, ఇంకా ఎంతో చేయవలసింది ఉన్నదని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, కురుమ రత్న, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ వివరించారు. కురుమలు అభ్యున్నతికి, కురుమల భవిష్యత్తు తరానికి 150 కోట్ల ఆస్తి చేకూర్చిపెట్టాను. అదంతా మన కురుమల ఆస్తి అని ఆయన వెల్లడించారు. కొమురవెల్లి లో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు జంగిటి కమలాకర్ కురుమ అధ్యక్షతన జరిగిన దొడ్డి కొమురయ్య 76వ వర్ధంతి సభలో యెగ్గె మల్లేశం ముఖ్య అతిథిగా పాల్గొని సుదీర్ఘంగా ప్రసంగించారు. రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడుగా తాను బాధ్యతలు చేపట్టిన సమయంలో సంఘంలో ఒక్క రూపాయి కూడా లేకుండే, అలాంటి సమయంలో స్వంత డబ్బులు ఖర్చు చేసి సంఘం అంచెలంచెలుగా ఎదిగి నేడు హైదరాబాద్ నడిబొడ్డున అఫ్జల్ గంజ్ లో కురుమ భవనం, మన్సూరాబాద్ మరో భవనం, గండిపేట సమీపంలో కోకాపేట్ ఐదు ఎకరాల భూమిలో ఆత్మీయ అదుర్స కురుమ హాస్టల్ భవనం అందరి సంఘం పూజాదికాలు, సభ్యుల సహకారంతో ఏర్పాటు చేయించానని ఎమ్మెల్సీ మల్లేశం తెలిపారు. చట్ట సభల్లో నాతో పాటు ఐదారుగురు ఎమ్మెల్యేలు ఉంటే ఇంకా ఎంతో సాధించేవాడినని, రాబోవు ఎన్నికల్లో కురుమలు ఉండే విధంగా తన వంతు కృషి చేస్తానని సభికుల హర్షధ్వానాల మధ్య అన్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల మన కురుమ నాయకులు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా పోటీకి సిద్ధమైతే వారిని గెలిపించే బాధ్యత తీసుకుంటానని, అలాగే ఆయా పార్టీల ఆదినాయకత్వంతో సంప్రదించి కురుమ ఆశావాహులకు టికెట్లు కేటాయించే విధంగా కూడా కృషి చేయగలనని కూడా ఆయన తెలియజేశారు. ఇదిలా




ఉండగా కొంతమంది మరో సంఘాలని స్థాపించి తనపై వాట్సప్ ఏవేవో పోస్టులు చేయడం, విమర్శలు చేరడం అవన్ని తానేమి పట్టించుక ోనని, ఏదైనా సమస్యలు ఉంటే సంఘానికి వచ్చి చర్చించాలని కొంతమంది వ్యతిరేకులు స్థాపించిన కెవైసిఎస్ విమర్శలను ఈ సందర్భంగా యెగ్గె మల్లేశం తిప్పికొట్టారు.

## మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిక ను వ్యతిరేకిస్తున్న నియోజకవర్గ నాయకులు

**హుస్నాబాద్ జులై 05 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నివాసంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి హుస్నాబాద్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా మీడియా ద్వారా వస్తున్న వార్తలను చూసి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా జిల్లా అధ్యక్షులు గాని పార్లమెంటు బాధ్యులు గాని ఎటువంటి సమాచారం లేదు అని చెప్పగా రాష్ట్రస్థాయి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా చేరుతున్నట్లుగా మంతనాలు జరుగుతున్నాయి అని తెలిసింది,అయితే వారు పార్టీ లో చేరుతున్న విషయం పై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. కాంగ్రెస్ పార్టీకి కీ.శే లు బొమ్మ వెంకన్న కుటుంబం గత 40 సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీకి కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. వారి నాయకత్వంలోనే ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గ స్థాయిలో 36000 సభ్యత్వాలు పూర్తి చేయడం జరిగింది.అలాగే పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమంలో మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సంస్థగతంగా పటిష్టంగా ఉంది స్థానిక సంస్థల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధించడం జరిగింది. ఇలాంటి మంచి స్థాయి కలిగి ఉన్న నియోజకవర్గంలో పార్టీ విడిచిపెట్టి వెళ్లిన వ్యక్తి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఆనాడు పార్టీ నుంచి వెళ్లేప్పుడు ఎందుకు వెళు న్నారు చెప్పలేదు నేడు ఎందుకు వస్తున్నాడో కూడా చెప్పడం లేదు ఇలాంటి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నటువంటి నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు పార్టీ పునరాలోచించాలి. మాకు అధిష్టానంపై పూర్తి నమ్మకం ఉంది. కానీ పార్టీలో ఆనాడు మోసం చేసి వెళ్లిన వ్యక్తి రేపు తిరిగి వెళ్లిపోడు అని అధిష్టానం భరోసా ఇవ్వగలదా? రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో అలాగే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, చింతల శిబిరాలు చెప్పినట్టుగా అలాగే కరీంనగర్ అలుగునూర్ చౌరస్తా లో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటా అని కోవర్టు లు ఉంటే పార్టీ నుంచి వెళ్లిపోండి అని చెప్పడం జరిగింది ఇప్పుడు ఇలాంటి కొరవట్టు రాజకీయాలు చేసిన వారిని తిరిగి పార్టీలోకి ఎలా చేర్చుకుంటారు? అని సూటిగా అడుగుతున్నాం అన్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడుకున్నటువంటి వారిని ప్రోత్సహించాల్సింది పోయి ఇలాంటి పార్టీ ఫిరాయింపులను ద్వారా బలంగా ఉన్న పార్టీని బలహీన పరిచే విధంగా ప్రోత్సహించడం సరికాదు అని ప్రవీణ్ రెడ్డి చేరికతో పార్టీలో కొత్తగా ఒరిగేది ఏమీ లేదు. వారి చేరికను ఇక్కడ సహకరించేది కూడా లేదు అని స్పష్టంగా నియోజకవర్గ స్థాయిలో ఉన్నటువంటి అన్ని మండల అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్ష,



కార్యదర్శులు అందరం నేడు పిసిసి ప్రెసిడెంట్ కు అలాగే అధిష్టానం దృష్టికి లేఖ రాయడం కూడా జరుగుతుంది అన్నారు. మా అభ్యర్థను మన్నించి అధిష్టానం ఆలోచించాలి అని కోరుతున్నాం. అలాగే నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది మా అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి గారికి పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నాము. వారి వెంటనే మేము పార్టీ లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న ఎన్నికల్లో విజయం కూడా సాధిస్తామని తెలియజేశారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బైపాస్ రోడ్ మార్గంలో గుంతలు ఏర్పడటంతో ప్రజలకు ఇబ్బంది అవుతున్నదనే విషయాన్ని గమనించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. వెంటనే గ్రావెల్ (డస్ట్) ఉపయోగించి గుంతలని పూడ్చటం జరిగినది. వెంట కౌన్సిలర్స్ గుగ్గిల హరీష్, అల్లే గంగసాగర్, కొలగాని ప్రేమలత సత్యం పాల్గొన్నారు.





మెట్ పల్లి పట్టణములో రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్న 4 ఎక్సల్ వాహనాలు మరియు 3 క్వింటాల బియ్యం పట్టుకోవడం జరిగిందని తెలిపిన మెట్ పల్లి తహసీల్దారరి

## మెటుపల్లి లో అదనపు కలెక్టర్ తనిఖీలు

**మెట్పల్లి జులై 05 (ప్రజామంటలు):** వెల్లుల్ల రోడ్డు ఖాదీ స్థలంలో నిర్మాణం అవుతున్న సమగ్రత వెజ్ అండ్ నాన్ వెజ్ నూతన మార్కెట్ను జిల్లా



అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ అకస్మాత్తుగా పర్యటించి పనులను తనిఖీ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.... వారంలో రెండుసార్లు పనులు పర్యవేక్షిస్తారని వచ్చినప్పుడు పనులు ఇప్పటికీ అప్పటికి తేడా కనబడాలని శరవేగంగా పనులు మొదలు చేయాలని లేబర్ సంఖ్య పెంచాలని త్వరత్వరగా పనుల నిర్మాణం జరగాలని, ఏ విధమైన నాణ్యత లోపించకుండా ఇంజనీర్ అధికారులు పర్యవేక్షించాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, మున్సిపల్ ఏఈ అరుణ్ కుమార్, ఇంజనీర్, సెక్షన్ ఇన్చార్జిలు బుర్రోళ్ళ శేఖర్, మహేష్, గంగాధర్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగుల పంపిణీ



**ధర్మపురి జులై 05 (ప్రజామంటలు):** ధమ్మన్నపేట్ విద్యార్థులకు ఉచితంగా 7 వేల రూపాయలు విలువ గల నోట్ బుక్కులు మరియు పలకలు 71 విద్యార్థులకు, జైన సహకార సంఘం అధ్యక్షులు సౌళ్ల నరేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాజరయిన ప్రజాప్రతినిధులు, జిల్లా మార్కెటింగ్ సంస్థ అధ్యక్షులు ఎల్లల శ్రీకాంత్ రెడ్డి దర్మపురి జెడ్పీటిసి బత్తిని అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అయ్యోరి రాజేష్, సర్పంచ్ పులిశెట్టి మల్లేశం, ఎంపీటీసీ తోడేటి గంగాధర్, సహకార సంఘం డైరెక్టర్ దండవేణి గంగమల్లయ్య, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గొల్లపెల్లి సత్తయ్య, ఉపసర్పంచ్ ముత్యాల శ్రీనివాస్, వార్డు సభ్యులు ఎస్ఎంసి కమిటీ అధ్యక్షులు జక్కుల భూమేష్, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## అదనం ఫీజులు వసూలు అడ్డుకున్న ఎన్ఎస్‌యూఐ

**జనగామ జూలై 05 (ప్రజామంటలు):** సప్లమెంటరీ పరీక్షల ఫీజు విద్యార్థుల నుండి అదనంగా వసూలు చేస్తు న్న ప్రైవేట్ ఇంటర్, ఓకే షల్ జూనియర్ కళాశా లల ముందు ఎన్ఎస్‌యూ ఐ జనగామ జిల్లా ఆద్వర్యంలో ధర్నా చేసి



అదనం వసూలు నివారించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ మాట్లాడుతూ.... ఫెయిల్ విద్యార్థులు పరీక్ష లు రాసి పాస్ అవ్వాలని ఫీజులు కట్టడానికి కళాశాలకి వెళ్తే ఒక్కో కళాశాల ల్లో ఒక్కో విద్యార్థి దగ్గర 200 నుండి 600 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారనే విషయం తెలిసిన ఎన్ఎస్‌యూఐ నాయకులు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు మాత్రమే తీసుకునేలా ప్రభుత్వ అధికారులని పిలిపించి మాట్లాడంతో అదనంగా తీసుకోకుండా జనగామ డిఐఇఒ శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీను, బాబుకు చేసినకృషికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద్ గౌడ్, హరి, ధీరజ్, సాయి రెడ్డి పాల్గొన్నారు.

## మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి 112 రోజుల జైలు శిక్ష

**సికింద్రాబాద్ జులై 05 (ప్రజామంటలు):** బాగా మద్యం తాగిన మత్తులో బస్తీ లో నానా హంగామా చేసి, న్యూసెన్స్ క్రియేట్ చేసిన మందుబాబును అరెస్ట్ చేసిన గాంధీనగర్ పోలీసులు కోర్టుకు రిమాండ్ చేయగా, కోర్టు జడ్జీ నిందితుడికి 112 రోజుల జైలు శిక్ష విధించారు. గాంధీ నగర్ ఇన్ స్పెక్టర్ ఎన్.మోహన్ రావు కథనం ప్రకారం..కవాడిగూడ కు చెందిన



శానపల్లి సాయికిరణ్ (25) అనే యువకుడు ఈనెల 3న తాగిన మత్తులో న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నాడని డయల్ 100 కు కాల్ రాగా, వెంటనే గాంధీ నగర్ పోలీసులు ఘటన స్థలానికి వెళ్ళి సాయి కిరణ్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆసమయంలో కానిస్టేబుల్స్ డ్యూటీకి ఆటంకం కలిగించాడు. ఈ క్రమంలో నిందితుడు సాయి కిరణ్పై 70 ఏ, 70 బీ, సీపీ యాక్ట్ 186 ఐపీసీ కింద ఈ-పెట్టి కేసు నమోదు చేసి 13వ స్పెషల్ మున్సిప్ మేజిస్ట్రేట్ సికింద్రాబాద్ కోర్టులో హాజరు పర్చగా, అతడికి 112 రోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఇన్స్పెక్టర్ ఎన్. మోహన్రావు తెలిపారు.

## పల్లెపల్లె కు బిసి ఉద్యమాన్ని తీసుకెళ్లి బీసిల ఐక్యత చాటుతాం

**జగిత్యాల జూలై 05 (ప్రజామంటలు):** బీసి సంక్షేమ సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చెసిన కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి ఇప్పటి వరకు అగ్రవర్ణ కులాలకు చెందిన వాల్లే ముఖ్యమంత్రి , మంత్రులు అయ్యారని జనాభాలో 60% ఉన్న బీసీలకు అవకాశం ఏ రాజకీయ పార్టీలు కల్పించలేదన్నారు. రాష్ట్రంలో బీసీ లందరు బీసీల హక్కుల గురించి పోరాడాలన్నారు. బీసీలను చైతన్య



వంతులను చేస్తు ప్రతీ పల్లెకు బీసీ ఉద్యమాన్ని తీసుకు పోయేందుకు రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారం సెప్టెంబర్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల రథయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతీ ఒక్కరిదని తెలియజేసారు .ఈ నెలలోనే 33 జిల్లాల్లో జిల్లా సదస్సులు ఏర్పాటు చేయనున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు తో పాటు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవరాం, ఉపాధ్యక్షులు గడప చంద్రశేఖర్, గుగ్గిళ్ల సత్యనారాయణ, శనిగారపు రాజేష్, గుమ్మడి రమేశ్, శనిగరపు రవింధర్ కస్తూరి లక్ష్మణ్, భైరవేని సత్తయ్య పాల్గొన్నారు.

## గుట్కా అక్రమ రవాణాపై సీసీఎస్ పోలీసుల దాడులు

రూ. 1,32,000 గుట్కా, ఒక స్కూటీ, సెల్ ఫోన్స్ స్వాధీనం
నలుగురి అరెస్ట్, మరో ఇద్దరు పరారీ

**జగిత్యాల జూలై 05 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్




ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ కిరాణా షాపులకు ప్రభుత్వ నిషేధిత గుట్కా ను సరఫరా చేస్తున్న రాజారాం గ్రామానికి చెందిన రంగ శివ కుమార్, టీఆర్ నగర్ కి చెందిన బొమ్మెర శ్రీనివాస్, బొర్ర రవీందర్ మరియు జగిత్యాల పట్టణానికి చెందిన కటకం సత్యనారాయణ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1,32,000/- రూపాయల ప్రభుత్వ నిషేదిత గుట్కా మరియు పొగాకు ఉత్పత్తులను, ఒక స్కూటీ మరియు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని జగిత్యాల పట్టణ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీసీఎస్ సిఐ కిరణ్ తెలిపారు. ఈ నిషేదిత గుట్కా సరఫరా కి సంబదించి మంచిర్యాల కి చెందిన అభిషేక్ మరియు నిజామాబాద్ కి చెందిన అబ్బు కిరాణం యజమాని పరారీలో ఉన్నారు అని తెలిపారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా ఉత్పత్తులను అమ్మినా, సరఫరా చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే అక్రమ రవాణా చేస్తున్న వారి వివరాలు సేకరించినట్లు, వారిపై త్వరలోనే పక్క ప్రణాళికతో దాడులు చేసి, గుట్కా అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని తెలపడం జరిగింది. ఈ తనిఖీలో జగిత్యాల పట్టణ ఎస్సై రహీం, సీసీఎస్ ఎస్సై రవీందర్, సిబ్బంది కిరణ్, రమేష్, శ్రీధర్ రెడ్డి, సాగర్ పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవ వేడుకలు

భారీగా తరలివచ్చిన భక్తులు



**సికింద్రాబాద్ జులై 05 (ప్రజామంటలు):** బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా సాగింది. ఈసందర్భంగా వేలాది మంది భక్తులు ఈసందర్భంగా ఆలయాన్ని సందర్శించి, అమ్మవారి సన్నిధానంలో పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలిండియా ముదిరాజ్ సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి. వెంకటేశ్వర్లు ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ నాయకులు బాలకృష్ణ, గడ్డం శ్రీనివాస్, కొండారాజు, లతా, జగన్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పూదరి గంగాధర్ మృతి

**జగిత్యాల/బుగ్గారం:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెలుగొండ గ్రామానికి చెందిన పూదరి గంగాధర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వెలుగొండ నుండి సాయంత్ర తన కొడుకుతో కలిసి ద్విచక్రవాహనంపై జగిత్యాల కు వెళ్తుండగా కల్లెడ శివారులో ఎదురుగా వస్తున్న మరొక



మోటార్ సైకిల్ ఢీ కొట్టింది. దీనితో తీవ్ర గాయాలై గంగాధర్ మృతి చెందారు. కొడుకు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. వెలుగొండ గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు పూదరి గంగాధర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గా బుగ్గారం మండలంలోని గోపులాపూర్ ప్రభుత్వ హైస్కూల్ లో పనిచేస్తున్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవంలో పాల్గొన్న మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ జులై 05 (ప్రజామంటలు):** బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం మంగళవారం వేలాది మంది భక్తుల సందడి మధ్య ఘనంగా జరిగింది. ఈసందర్భంగా శాస్త్రోక్తంగా వేదపండితులు అమ్మవారి కళ్యాణాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందచేశారు. అనంతరం నిర్వహించిన భక్తుల అన్నదానం కార్యక్రమంలో మర్రి శశిధర్ రెడ్డి




స్వయంగా పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఆయనతో పాటు సనత్ నగర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి కొప్పుల వ్యాఖ్యలు అర్ధరహితం

### మేమడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పండి

జగిత్యాల జూలై 05 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... ప్రధానమంత్రి తెలంగాణకు వస్తే తెలంగాణ ప్రజలు బోలెడు ఆశలు పెట్టుకున్నారని కానీ మోడీ తెలంగాణ గురించి ఏం మాట్లాడకుండ ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారని చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వాళ్ళించినట్లుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిదులు మర్రిపెల్లి సత్యమ్, భూమి రమణ కుమార్ లు విమర్శించారు. మంత్రి మాట్లాడుతూ బీజేపీ పార్టీ యువతను రెచ్చగొడుతుందని దేశంలో మత విద్వేషాలు సృష్టిస్తోందని చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ లో ముఖ్యమంత్రి వాడకో బెల్ట్ షాప్ పెట్టి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేపడుతూ యువతను మత్తులో చిత్తు చేస్తూ బంగారు భవిష్యత్తును నాశనము చేస్తే కేంద్ర ప్రభుత్వం అగ్నిపథ్ లాంటి పథకం తీదుకొచ్చి యువకులకు సైనిక శిక్షణను ఇస్తూ దేశభక్తులుగా తయారు చేసి దేశరక్షణలో భాగస్వాములు అయ్యేలా చర్యలు చేపడితే రానున్న రెండు సంవత్సరాలలో యువకులు దేశభక్తులుగా మారితే లౌకికవాదులకు ఈ దేశంలో స్థానం ఉండదని గ్రహించి కేంద్రంపై గుడ్డిగా విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాక ఎక్కడ కూడా మత కల్లోలాలు జరగలేదని మీ పాలనలోనే మీ అసమర్థత వల్ల మీ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉండడం వల్లనే ముస్లింలు దాడిచేసి వందలాది మంది హిందువులు ధన మాన ప్రాణాలు కోల్పోయారని అయిన హిందువులపైనే అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపిన విషయం తెలంగాణ ప్రజలు మరచిపోలేదన్నారు. ఈ విషయం లో మంత్రులు ఎందుకు నోరు తెరవలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి తెలంగాణకు వచ్చింది బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న అనంతరం కార్యకర్తలకు మార్గదర్శనం చేసి కేంద్ర ప్రభుత్వం చేసిన పనుల గురించి మాత్రమే అని విమర్శలు చేసిన మీకు సమాధానం చెప్పడానికి కాదని అన్నారు. ఈ సందర్భంగా మేమడిగే 10 ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మీరు వేసిన బిస్వాల్ కమిటీ ఇచ్చిన 1,91,126 ఉద్యోగాల భర్తీ ఏమైంది? తెలంగాణలోని 12,000 పాఠశాలలు మూతపడ్డాయి అలాంటప్పుడు కేజి టూ పిజి ఉచిత విద్య ఎక్కడ? రాష్ట్ర రాజధానిలో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్ళు నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లో 2 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రక్రియ ఎందుకు ఆగిపోయింది? రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదు? అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ఉచిత ఎరువుల పంపిణీ ఏమైంది? సొంత జాగా ఉంటే ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల




రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైంది? దళితులకు మూడెకరాల భూ పంపిణీ ఏమైంది? విద్యార్థులకు ఫీజు రీఅంబర్స్మెంట్ ఎందుకివ్వడం లేదు? కౌలు రైతులను రైతుబంధు పథకంలో ఎందుకు చేర్చలేదు? విఆర్వో వ్యవస్థ రద్దు చేసి ధరణి పోర్టల్ లో ఊర్లకు ఊర్లే మాయం అయిన జరిగిన పొరపాట్లను సవరణ చేయడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? వీటన్నింటికి సమాధానం చెప్పడం చేతకాక ప్రజలు ఎక్కడ నిలదీస్తారో అని భయపడి ముందస్తు అరెస్టులు అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తూ నయా నైజాం పాలన కొనసాగిస్తున్నారని అందుకే తెలంగాణ ప్రజలు టీఆరెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈసమావేశంలో బీజేపీ నాయకులు కస్తూరి సత్యమ్, ఠాకూర్ పవన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పొద్దంతా క్యాబ్ డ్రైవర్...

# రాత్రేమో దొంగతనాలు...

**పోలీసులకు చిక్కిన ఘరాన దొంగ**

**భారీగా సొత్తు స్వాధీనం**

**సికింద్రాబాద్ జులై 05 ( ప్రజామంటలు):** గతంలో అనేక దొంగతనాల కేసుల్లో పలుమార్లు జైలు శిక్ష అనుభవించి బయట కొచ్చిన ఓ ఘరాన దొంగ ఎట్టకేలకు తిరిగి పోలీసులకు చిక్కాడు. గాంధీ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ మోహన్రావు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు కుచెందిన మిక్కిలి వంశీకృష్ణ అలియాస్ శ్యాం రిచర్డ్, లోకేశ్, శామ్ అనే క్యాబ్ డ్రైవర్ గత కొంతకాలంగా సిటీలోని ఎల్బీ నగర్ లో నివాసం ఉంటున్నాడు. చేస్తున్న డ్యూటీలో భాగంగా క్యాబ్ తీసుకొని కాలనీలు, అపార్ట్మెంట్ ల వద్దకు వెళ్ళినప్పుడు తాళాలు వేసిన ఇండ్లను గమనిస్తూ, రెక్కీ నిర్వహించే వంశీకృష్ణ రాత్రుళ్ళు దొంగ అవతారమెత్తేవాడు. తాళాలు వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా చాకచాక్యంగా దోపిడికి పాల్పడి ఇండ్లల్లో ఉన్నదంతా ఊడ్చుకొని వెళ్ళేవాడు. ఇంతవరకు గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో రెండు దొంగతనాలు, బేగంబజార్ స్టేషన్ లో ఒకటి, నర్సరావుపేట లో మూడు చోరిలకు పాల్పడి జైలు కు కూడ వెళ్ళివచ్చాడు. తాజాగా గతనెల 24 వ తేదిన కవాడిగూడ కోదండ రెడ్డి నగర్ ప్రాంతంలోని జి.మురళీ మోహన్ ఇంటిలో చోరికి పాల్పడి పారిపోగా, అక్కడ లభించిన ఆధారాల ప్రకారం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చేపట్టి పట్టుకున్నారు. దొంగ వంశీకృష్ణ నుంచి 19 తులాల బంగారం, 3 లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, ఒక స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఊరికి వెళ్ళినప్పుడు ప్రజలు



పక్కనింటి వారికి, సంబందిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని, ఖచ్చితంగా కనీసం రెండు అయినా సీసీ కెమెరాలను భిగించుకోవాలని కోరారు. బంగారం, నగదు లాంటి విలువైన వస్తువులను ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్ లో దాచిపెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా 'మహాంకాళి జాతర'

సికింద్రాబాద్ జులై 05 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే మహంకాళి జాతర ను ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం డెక్కన్ మానవ సేవాసమితి నూతన అధ్యక్షుడు బాల సుందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. బాల సుందర్ ను మంత్రి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 17 న జరిగే జాతర, 18 న జరిగే రంగం సందర్భంగా వచ్చే లక్షలాది మంది భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు డెక్కన్ మానవ సేవాసమితి తో పాటు పలు సేవా సంస్థలు అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని అన్నారు. ఆలయం వద్ద రోడ్ల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, జాతర నాటికి పూర్తవుతాయని చెప్పారు. మంత్రి వ్యక్తిగత నిధులతో నిర్మించిన 2 ఆర్చీలను ఈ నెల 15 వ తేదీన ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రెటరీ సీకే. నర్సింగ్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శీలం ప్రభాకర్, ఆర్య సమాజ్ అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీలు విశాల్ గిరి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ లాటరీ విజేత గడ్డం రమేష్ తల్లి పేరిట పలు సేవా కార్యక్రమాలు

**గొల్లపల్లి జులై 05 (ప్రజామంటలు):** మండలం లోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాజవ్వ మల్లయ్య దంపతులకు కుమారుడైన గడ్డం రమేష్ అనే ఎన్ఆర్ఐ దుబాయ్ లాటరీ రూ 77777 ధరమ్స్ గెలుచుకోగా ఇండియాలో సుమారు రూ 17.5 లక్షల రూపాయల విలువ దుబాయ్ లో రమేష్ మల్లయ్య క్లీనింగ్ కంపెనీ పేరిట సొంతంగా కంపెనీ స్థాపించిన 27 ఏళ్ల రమేష్ ఆరు సంవత్సరాల క్రితం పొందిన రమేషు అన్నది కాలంలోనే సొంతంగా కంపెనీ స్థాపించి పలు యువకులకు ఉపాధి కల్పిస్తున్నాడు. ఈ క్రమంలో రెండు నెలల కిందట సరదాగా ఇండియా రూపాయలు 1000 రూ వెచ్చించి తన పేరు లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు గత నెలలో లాటరీ కంపెనీ డ్రా తీయగా రూ 17.5 లక్షల ప్రైజ్ మనీ రమేష్ గెలుచుకున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు జూన్ 27న కంపెనీ ప్రతినిధులు రమేష్ ఉంటున్న ఇంటికి వచ్చి ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా తనకు లాటరీ ప్రైజ్ మనీ తెలుసుకోవడం సంతోషంగా ఉందని తన తల్లి గత సంవత్సరం కరోనాతో మృతి చెందిందని తన తల్లి పేరిట పలు సామాజిక సేవా కార్యక్రమాలు లాటరీలో వచ్చిన ప్రైజ్ మనీ కొంత మేరకు వెచ్చించినట్లు రమేష్ తెలిపారు.



## ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



**చిగురుమామిడి జూలై 05 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కేంద్రంలోని శ్రీస్వయంభూ పాంబంఢ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ప్లవ నామ సంవత్సర ఆషాఢ శుద్ధ షష్టి తిధిని పురస్కరించుకొని, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కుమార షష్టి కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత వైభవపెతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఉపాసకులు శ్రీశ్రీశ్రీ పూజ గురు ఉమేష్ స్వామీజీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

## చిన్నారులు.... 'కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి'

ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల

స్కై ఆధ్వర్యంలో విద్యార్థులకు సామూహిక జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్ జులై 05 (ప్రజామంటలు):** విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదవాలని, అందుకు తల్లిదండ్రులు, టీచర్లు సహకరించాలని




ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. మంగళవారం పద్మారావునగర్ లోని మైలార్ గూడ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...చదవమని పిల్లలను మరీ ఒత్తిడి చేయకుండా, వారికి ఇష్టమైన రీతిలో చదువుపై ఏకాగ్రత పెంచేలా ప్రయత్నించాలని కోరారు. పిల్లల చదువే వారి భవిష్యత్ ను నిర్ణయిస్తుందని ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ అన్నారు. స్కై ఫౌండేషన్ దశాబ్దకాలంగా చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు బాగుంటున్నాయని అంటూ ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని లను శేఖర్ కమ్ముల అభినందించారు. ఈసందర్భంగా శేఖర్ కమ్ముల చిన్నారులతో కలసి కేక్స్ కట్ చేసి, ఆట వస్తువులు, స్నాక్స్ లను అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఫౌండేషన్ సభ్యులు హైందవి, హర్ష, జతిన్, అఖిల్, ధీరజ్, సాయికిరణ్, రవిగౌడ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి లో నిషేధిత అంబర్, గుట్కాలు పట్టివేత



**గొల్లపల్లి జులై 05 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో నల్లగుట్ట ప్రాంతాలలో ప్రభుత్వం నిషేధించిన అంబార్ మరియు గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నారని సమాచారం మేరకు గొల్లపల్లి లోని కిరాణం నడుపుతున్న చిట్టమల్ల రమేష్ వద్ద నుంచి సుమారు 7,515/- రూపాయల విలువగలవి, అలాగే నల్లగుట్టలో కిరాణం నడుపుతున్న కొత్తపెల్లి శ్రావణ్ కుమార్ వద్ద నుంచి సుమారు 5,521/- రూపాయి విలువ గల అంబర్ మరియు గుట్కా ప్యాకెట్లను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. ప్రజలకు హాని కలిగించే మరియు ప్రభుత్వం నిషేధించిన ఎలాంటి వస్తువులు అమ్మిన కానీ అమ్మిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు పోలీసులు.

## నేడే జూనోసిస్ దినోత్సవం సందర్బంగా (పెంపుడు కుక్కలకు) ఉచిత వాక్సినేషన్

**జగిత్యాల జూలై 05 (ప్రజామంటలు):** జూనోసిస్ దినోత్సవం సందర్బంగా బుధవారం పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ ప్రధాన పశు వైద్యశాలలో ఆంటీ రేబిస్ టీకాలు ఉచితంగా ఉదయం 9:00 గం. నుండి మధ్యాహ్నం 12:00 గం వరకు వేయనున్నట్లు డా. మదన్ మోహన్ పెంపుడు కుక్కల యజమానులు సద్వినియోగ పర్చుకోవాలని తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com